శ్రీ కె. కృష్ణమూర్తి (హరిశ్చంద్రపురం) :—అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశ పెటిన ఈ ఎమెండ్‌మెంటును వ్యతిరేకిస్తున్నాను. దానికి కొన్ని కారణాలు చెప్పదలచు కొన్నాను. మనరాష్ట్రంలోని కొత్తగూడెం ప్రాంతంలో మెనేజిమెంటు, లేబరు వుందని ప్రత్యేకంగా ఆ ఏరియాకు సంబంధించి ఈ ఎమెండ్‌మెంటు తెస్తున్నట్లు మంత్రిగారు చెప్పారు. ఒక ఏరియాకు సంబంధించి ఎమెండ్‌మెంట్ తేవటం భావ్యం కాదని మనవిచేస్తున్నాను. ఈ ప్రాంతంలో elections పెడితే తగాదాలు వస్తాయని, అటు మేనేజిమెంటుకు, ఇటు లేబరుకు. కొంత మంది ఆఫీసర్స్‌కు ప్రాతినిధ్యం ఇస్తూ ఒక కమిటి వేయాలనే వున్నట్లుగా

తెలిపారు. తగాదాలు వస్తాయని సమితుల, పంచాయితీల ఎన్నికలు మానేస్తున్నారా అని అడుగుతున్నాను. ఈ ఎమెండ్‌మెంట్ ప్రకారం ప్రభుత్వానికి నామినేట్ చేసే అధికారం వుంది. కొంతమంది వ్యక్తులకు స్థానం కల్పించే అవకాశం వుంది. కనీసం చైర్‌మన్, వైస్ చైర్‌మన్‌లకు సంబంధించి అక్కడ ఇండ్లు కొన్నవారు ఎన్నుకొనే పద్ధతి పెడితే బాగుంటుంది. హౌస్‌టాక్స్ ఎసెస్‌మెంట్ ఫిక్స్ చేసే అధికారం కమిటీకి వుంది. కమిటీలో not less then 9 and not more than 15 అని చెప్పారు. 15 వరకు ప్రభుత్వం అధికారం వుంచుకోవటం వల్ల ఏమీ ప్రయోజనం వుండదు. కనుక కమిటీ లేకుండా మిగిలిన చోట్ల మాదిరే ఇక్కడ కూడా అక్కడ ఇండ్లు కట్టుకొని నివసించే వారు ఎన్నుకొనే పద్ధతి పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పెద్ద పెద్ద ఫ్యాక్టరీలున్న విశాఖపట్టణం మొదలైన ప్రాంతాలు ఎన్నో వున్నాయి. కేవలం కొత్తగూడెంకు ఈ విధంగా చేయటం ఎందుకో అర్థం కావటం లేదు. ప్రత్యేక కమిటీలుగా, బోర్డులుగా వుండే ఎలక్ట్రిసిటీ, హౌసింగ్ బోర్డులలో ఎన్ని అన్యాయాలు జరుగుతున్నాయో మనకు తెలుసు. కనుక ఇక్కడ కమిటీ అనేది లేకుండా మునిసిపాలిటీగా ఎలక్షన్స్ జరిపి అన్ని చోట్ల జరిగే ప్రకారం జరపాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, కేవలం కొత్తగూడెంను దృష్టిలో పెట్టుకొని చేయటంకన్న యింకా యిటువంటి ప్రాంతాలు మన రాష్ట్రంలో చాలా వున్నాయి. నాగార్జునసాగర్ ఏరియా మొదలైనవి వున్నాయి. ఇటువంటి వాటినన్నిటిని దృష్టిలో పెట్టుకొని జనరల్‌గా ఈ ఎమెండ్‌మెంటును వర్తింప చేస్తే బాగుంటుంది కనుక ఇప్పటికైనా అట్లా చేయటం బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు చేస్తున్న వ్యవహారం చూస్తుంటే వెనుక బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి అధికారం అప్పగించినట్లుగా ఇప్పుడు ఈ కొత్తగూడెంలోని కాలరీస్ కంపెనీకి ఆక్కడి స్థానిక పరిపాలనాధికారం అప్పగిస్తున్నట్లుగా వుంది. అది గవర్నమెంటు భూమి అయినప్పటికీ బొగ్గు తోసుకోటానికి లీజ్‌కు ఇచ్చారు. దాని తరువాత అక్కడ ఏర్పడిన గ్రామంలోని ప్రజల మీద అధికారం వారికి సంక్రమించిందన్నారు. భూమి లీజ్‌కు ఇచ్చాము కనుక అక్కడ కట్టిన ఇండ్ల మీద కూడా వారికి అధికారం వుందనే భ్రమలో ప్రభుత్వం పడి అక్కడి ప్రజలను అమ్మకోవేసి పరిస్థితిలో ప్రభుత్వం వుండటం శోచనీయం. కనుక వారికి లీజ్‌కు ఇచ్చిన భూమిని బొగ్గు వేసుకొనటానికి వరకే పరిమితం చేసి. అక్కడ మునిసిపాలిటీ ఏర్పాటు చేసి మిగిలిన అధికారాలన్నీ ఆ మునిసిపాలిటీకి ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అక్కడున్న ప్రజలను పాలించే అధికారం ఆ కంపెనీకి దక్కకుండా అక్కడ మునిసిపాలిటీకే వుండేట్లుగా చేయాలి లేదా ఈ ఎమెండ్‌మెంట్ ఒక్క కొత్తగూడెంకే గాక ఇటువంటి అన్ని ప్రాంతాలకు వర్తింప చేసేట్లుగా సవరించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ బిల్లు ఈ విధంగా తీసుకొని రాకుండా వుంటే చాలా బాగుండేది. దీని అభిప్రాయం తోటి మేము ఏకీభవిస్తున్నాము. కాని దాని contents మాత్రం అనుకొన్నదానికి వ్యతిరేకంగా వున్నాయి. ఇదివరలో గ్రామ పంచాయితీల బిల్లును రూపొందించేటప్పుడు, దానిలో ఏదైనా గ్రామ పంచాయితీ

ఏర్పడి, అక్కడ ఏమైనా industrial centres, అవ్వీ వుండేటట్లయితే ప్రత్యేకంగా వాటికి town ship అనేది ఏర్పరచాలని సెక్షన్ 5 లో కాబోలు ఏర్పాటు చేసి గ్రామ పంచాయితీల యాక్టులో దానిని ఏర్పరచాము కాని యిది ఎక్కడా కూడా అమలు జరుపబడలేదు. ఆ తరువాత ఏమన్నారంటే 21 వేల జనాభా మించేటప్పటికల్లా అది మునిసిపాలిటీ అవుతుంది కనుక మునిసిపల్ ఏరియాస్‌కు సంబంధించినటువంటిది కావలసి వస్తుంది. ఆ ఏరియాస్‌లో వున్నవాటిని మునిసిపాలిటీస్ చేయడం కోసమని మళ్లీ తీసుకొస్తామన్నారు. ఇది నిజంగా అక్కడ వుండే ప్రజలు — కొత్తగూడెం కానివ్వండి, ఇల్లెందు కానివ్వండి — అట్లాగ యింకా అనేకమైనటువంటి ఏరియాస్‌లో వున్నాయో ఆ ఏరియాస్‌లో వున్నవాళ్లందరూ కోరిన తరువాత యిటువంటిది తీసుకు రావాలని అనుకోవడం జరిగింది. అంతేకాని ఇది కొత్తగూడెం కోసమనే ఉద్దేశించినది కాదు బహుశః intention కొత్తగూడానికి కాని, ఏ చోటనైనా సరే ఉపయోగపరచ డానికి general clauses తప్పితే అది ఒక కొత్తగూడెం కోసమని మాత్రం లేదు. ఆ విషయంలో నాకేమీ అనుమానం లేదు. అది బాగానే వుంది. కాని అసలు యిది డెమోక్రసీ కావాలని కోరుతున్న ఈ రోజులలో తీసుకుపోయి అంతా కూడా nomination క్రింద పారేసెయ్యడం. యిది ఈ విధంగా దేనికి ఉద్దేశించారో నాకు అర్థం కాలేదు. అంటే బహుశః రేపు పంచాయితీ Act ను లేకపోతే Municipalities Act ను nominations వుండేదానిగా చేయడానికేమైనా ఆదేశిస్తున్నారా : అది మాకేమీ తెలియలేదు. ఇప్పుడు మన Government Policy ఏ మార్కెటింగ్ కమిటీ పెట్టినా, లేక libraries ను ఏర్పాటు చేసినా, ఏది పెట్టినా, ఇదివరకు election bodies ఏవైతే వున్నాయో అవన్నీ కూడా nominations పద్ధతిలో జరిగి యిది ఈ Government అనేటటువంటిది క్రొత్తగా ఈ democracy nominated democracy గా వస్తుంది. మనం అయూబ్ ఖాన్ రాజ్యంలోకి వెడతున్నాము, ఆయనను అనుసరించాము. ఇండొనీషియాలో guided democracy ఇక్కడేమన్నా basic democracy. అంటే నూటికి 50 మందిని elect అయేటట్లు, తక్కిన 50 మందినీ nominated వాళ్లగా చూసేటట్లుగా తీసుకువచ్చినదేమైనా యిదీ basic democracy — Basic democracy in Pakistan. ఇప్పుడు మనం nominated democracy అనేది యింకొకటి తీసుకురాబోతున్నట్లుగా అవుపడుతున్నది. కనుక ఎక్కడికి పోయినా నామినేషనా ? ఇప్పుడు దీంట్లో మీరు అడిగిన దాంట్లో నామినేషన్స్ తీసుకొచ్చారు. అది నేను మీ దృష్టికి తీసుకువస్తాను. Where any local area is declared as notified area, the Government mav pass such orders as they may deem fit, as to exclude the local area from the jurisdiction of the local authority concerned ; as to the disposal of any part of the property vested in such local authority and as to the discharge of the liabilities of such local authority relating to the said property or arising from such local area- అది బాగానే వుంది. అసలు మొట్టమొదట local authority ఏర్పరచాలని చెప్పేసి the government may, by notification in the Andhra Pradesh Gazette declare any local area to be notified area మునిసిపాలిటీగా ఏర్పరచాలని for the purpose of application of all or any of the provisons of this Act in the said notified area అని ఒకటుంది. అచ్చం notified area గా ఏమైనా ఉంచుదామనుకుంటే,

లేదని, ముఖ్యమైన democratic institutions municipalities కే ఆ Act ప్రకారంగా ఏ ఏ అధికారాలు యిచ్చామో ఆ అధికారాలన్నీ కూడాను ఈ local committee కి కూడా అస్వాదం అవుతున్నాయంటే ఏమున్నమాట? దాదాపుగా municipal status లోనే వుంది. ఈ municipal status లో వుంది ఎందువల్లనంటే industrial centres కావడంవల్ల అసలు న్యాయంగా దానిని municipality క్రిందనే declare చేయవచ్చు. మరి ఆ యిబ్బంది వారికెందుకు వచ్చిందో? మనం ఇక్కడికివచ్చి దాదాపు 13 సంవత్సరాలైంది. మనం ఈ 13 సంవత్సరాలనుంచి ప్రతి తడవా అది వస్తున్నది, ఆలోచిస్తున్నామన్నారు. అప్పుడు ఇల్లెందు సమస్య వచ్చింది. ఆలోచిస్తున్నామన్నారు; కమిటీ వేస్తామన్నారు. వదలి పెట్టేశారు. ఇప్పుడేమన్నా కొత్తగూడెం పైన బాగా concentration వచ్చేసింది. దాని మీద ఈ ఆలోచనవచ్చింది. జనాభా ఎక్కువైనారు, facilities తక్కువైనాయి. ఈ రోజు చేసే దిక్కులేకుండా పోతున్నది. ఆ తరువాత అది management వున్నటువంటి కాలరీస్ వాళ్లే మన్నా పూర్వోని మిగతా సంగతులను ఆలోచించకుండా వాళ్లకు సంబంధించినవే ఆలోచిస్తున్నారు. అటువంటి కూలీలేకాకుండా local జనంవచ్చి పడ్డారు, దానంతటదే ఒక township గా వృద్ధవుతున్నది. అది grow అవుతున్నందుకు సంతోషమే దానికెవరూ బాధపడడం లేదు. కాని grow అయ్యేటటువంటి township కు కావలసినటువంటి amenities ను Democratic institution ద్వారా తీసుకురాకుండా ఉంచడం తప్పు అని అనుకున్నాం కనుక యిప్పుడు అందుకోసమని Municipalities Act Democratic Act కనుక దానికి ఈ Act ను తీసుకువస్తున్నాము అని అంటున్నాము. అట్లాంటిది, ఈవేళ ఎందుకు ఈ ఉద్దేశ్యం తోటి nominations అని యిందులో వేశారో నాకర్థం కాలేదు ఈ nomination లేకుండా నేను కోరేది, ఆ నంబరు ఏమైనా యిక్కడ చెప్పారనుకోండి, జనాభానుబట్టి, వాటిని బట్టి, minimum, maximum notification యిస్తామని చెప్పినారు, ఏమైనా — it shall not be less than 7 but more than 15; ఆ విధంగా ఒక Committee ఏర్పడ్తామన్నారు అంతవరకు బాగానేవుంది. To be naminated అనే మాట వుంచేనే — nominated అంటే ఏమిటి? ఈ గవర్నమెంటు పైన కూర్చుని ఇక్కడ వున్నటువంటి municipal administration గదిలో ఎవర్ని పెడదాము ఎవర్ని తీసివేద్దాము? అనేటటువంటివిధంగా....పోతనగారు చెప్పినట్లుగా "అమూల సౌధంబు దాపల" అన్నట్లుగా, యిక్కడ కూర్చుని ఇక్కడనుంచే మనుషుల జాబితాలు వ్రాసి పంపడమేనా లేకపోయినట్లయితే అక్కడ వున్నటువంటి ప్రజలున్నారు. వాళ్ళకు కావలసినటువంటి amenities ను బట్టేసే వాళ్లు ఎవరిని ఎన్నుకుంటారో అనేది స్వేచ్ఛ వారికివ్వడమా అనేది వున్నది. అందువల్ల basic point ఏమిటంటే యిక్కడ Government nominated అని పెట్టి వాటినేర్పరచడమనేది తప్పు. ప్రభుత్వానికి ఎక్కువ విశ్వాసం పోయి nominations పద్ధతిమీద యివన్నీ తీసుకువస్తున్నామంటున్నారు. అది ఒకటి definiteగా చెప్పండి. అది చెప్తే తక్కిన విషయాలలో పెద్ద అభిప్రాయ భేదాలు వుండవలసిన అవసరం లేదు. ఇంకొక point ఏమిటంటే ఈ వున్న అధికారాలన్నీ యిచ్చామన్నప్పుడు కాలరీస్‌గురించి చెప్పారు, కొత్తగూడెం గురించి చెప్పారు. కొత్తగూడెం గురించి చెప్పినప్పుడు కొత్తగూడెంలో వున్నటువంటి

property ఎవరిది? అది సింగరేణి కాలరీస్‌వారిది. అది సింగరేణి కాలరీస్‌వాళ్ళది అయినప్పుడు ఈ property తో వీళ్ళకు ఏమి వుంది సంబంధం? ఈ property ఏమున్నా మునిసిపాలిటీకి వస్తుందా అంటే roads, taps వగైరాలుమాత్రం మునిసిపాలిటీకి వున్నాయి. సరే యింకో బిల్లు రాబోతున్నదనుకోండి. వాళ్లు ఏర్పరచుకున్న టువంటి electricity generation ను nationalise చేస్తామన్నాము, గవర్నమెంటు తీసుకుంటామన్నారు. ఆ విధంగా అక్కడ వున్నటువంటి township area అని declare చేసేదైతే వుంటుందో ఈ township లోనూ రెండు రకాల townships గా అప్పుడు తున్నాయి. ఇది extended టౌన్‌షిప్పా, లేకపోతే ఒకచోట blockగా వుండేటటువంటి టౌన్‌షిప్పా? Block గా అంటే ఉదాహరణకు మనవిచేస్తాను, కొత్తగూడెం వున్నది. ఆ వూళ్లో వున్న ఏరియాలో అన్ని యిళ్లూకూడా దగ్గరగానే వున్నాయి అది బాగానే వుంది. కాని కొద్దిదూరం పోయేటప్పటికల్లా ఒక మైలు అరమైలు దూరంలో వేరే యిళ్ళు కట్టుకుని వున్నారు. ఆ area కూడా దీంట్లోకి వస్తుందా? లేకపోతే definedగా ఒక area మాత్రమే, యిదిగో ఈ radius లో వున్నటువంటి area అని చెప్పి...

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— ఈ area కూడా దీంట్లోకే వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ area కూడా వచ్చేటట్లయితే వాళ్ళకు కావలసినటువంటి సౌకర్యాలు కావాలని అంటే రోడ్లు వేయమన్నా, నీళ్ళు అవీ యివ్వమన్నా ఆ మధ్యలో స్థలం అంతా కూడా మనదికాదు, అది మళ్ళీ కాలరీస్ వాళ్ళది. అందువల్ల ఆ కాలరీస్ వారి (స్థలం) మీద ఈ కమిటీ రోడ్డు వేస్తుందా? కమిటీవాళ్ళు రోడ్డు వేస్తే property వాళ్ళది, రోడ్డు వీళ్ళది అవుతుంది. వాళ్ళు ఏమాత్రమైనా అభ్యంతరం చెప్పినప్పుడు కనుక దానికి కావలసినటువంటి amenities కి కావలసినటువంటి area అయినా మేము గవర్నమెంటు తరఫున తీసుకుంటున్నామని notification యిస్తారా? ఆ వివరాలు చెప్పకపోతే మనలను యాబు చేయడమే అవుతుంది. అందువల్ల యిందులో two points వున్నాయి. ఆ area లో వాళ్ళ movable property వదిలేసెయ్యండి, movable property అయినా వస్తుందా? ఆ విధంగా మీరు declaration యిస్తున్నారా? ఆ తరువాత రోడ్లు అవీ వేసినప్పుడు ఆ డబ్బు ఎక్కడనుంచి వస్తుంది? వాళ్ళు ఎంత యిస్తారో చెప్పాలి మీరు. ఇవన్నీ కూడా ఏర్పరిస్తే బాగుండేది. అన్నిటికన్నా basic point మళ్లీ మొదటికి వస్తున్నాను. Repeat చేస్తున్నాను: ఇక్కడ election లేకుండా చేసినదిమాత్రం అంగీకరించడానికి వీల్లేదు. ఇదైతే బాగానేవుంది, కాని contents మాత్రం చాలా అధ్వాన్నంగా వున్నవి. అది మార్చివేయాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా ! ఇప్పుడు మనకు 2, 3 చట్టాలున్నాయి. ఈ స్థానిక స్వపరిపాలనను అభివృద్ధి పరచేదానికి ఈ రెండు మూడు చట్టాలలో మొత్తం వ్యవస్థకు మనం సమీకరించవలసినటువంటి బాధ్యత వున్నది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితులు వున్నాయి. కాబట్టి ఈ వేళ మునిసిపాలిటీస్ యాక్టును సవరించి మరి ప్రజలకు అప్పచెప్పవలసినటువంటి అధికారాన్ని ప్రభుత్వమే నరాసరి చేత పెట్టుకోడానికి ప్రయత్నం చేస్తావున్నారు. ఎందుకంటే జనాభా ప్రాతిపదిక ప్రకారం పంచాయితీల నిర్మాణం చేయాలి. లేదా; ఆదాయం పెరిగి, జనసంఖ్య

పెరిగితే అవి మునిసిపాలిటీస్ అవుతున్నాయి అంతే కాకుండా విస్తృతంగా ఆదాయం వచ్చే జనసంఖ్య విశేషంగా వుంటే, చాలా హెచ్చుగా వుంటే వాటిని కార్పొరేషన్సు చేస్తున్నాము. మరి ఈ మూడింటిలోనూ దీనిని చూపించడానికి వీల్లేని పరిస్థితులు ఎందుకు రాబోతున్నాయో తెలియదు. ఎందుకంటే ఒక వేళ పంచాయితీలో కొంత భాగం వుండి సరిహద్దులో కొంత భాగం మునిసిపాలిటీస్‌తో వుండి ప్రత్యేకంగా యిలాంటి projects ఏర్పడినచోట, వున్నచోట ఒక township కనుక ఏర్పడినట్లుగా వుంటే, అలాంటి town ship జనసంఖ్యను ఆధారం చేసుకొని, పంచాయితీని నిర్మించ డానికి వీలవుతుందా? లేకపోతే మునిసిపల్ మునిసిపాలిటీ చేయడానికి వీలవుతుందా అనేది ఆలోచించాలి కాని ప్రభుత్వమే ఎక్కువ అధికారాన్ని తీసుకొనే విధంగా చట్టాన్ని సవరించవలసినదని శాసనసభ ముందుకు రావడం మాత్రం కొంచెం విచిత్రంగానే కన్పిస్తూంది. ఎందుకంటే యిప్పటికే ప్రభుత్వం తన అధికారాలన్ని సకాలంలో సక్రమంగా నిర్వహించలేనటువంటి పరిస్థితులున్నాయి. ఇప్పటికి. ప్రభుత్వము తన అధికారాలను సక్రమంగా, సకాలంలో నిర్వహించలేనటు వంటి పరిస్థితులు ఉన్నాయి. దీనికి ఒక చిన్న ఉదాహరణము చెప్పగలను. ఇప్పుడు క్రొత్తగా మనము ఏర్పాటు చేసుకొన్నటువంటి మునిసిపల్ చట్టము ప్రకారము శాసన సభ్యులందరు కూడా మునిసిపల్ కౌన్సిల్సులో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. ఆ విధముగా నేను చీరాల నియోజకవర్గము శాసనసభ్యుడను కాబట్టి చీరాల మునిసిపల్ కౌన్సిలులో ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా ఉన్నాను. కాని దురదృష్టవశాత్తు మొదటి 90 రోజుల కాలంలో నేను ఓత్ తీసుకోవడానికి సావకాశం దొరకలేదు. నేను గ్రామాంతరాలలో ఉన్న సమయాలలో వారు మీటింగ్సు వేసుకోవడం వలన మొదటి 90 రోజులలో కూడా నేను ఓత్ తీసుకోలేదు. కాని మునిసిపల్ చట్టములో స్పష్టంగా చెప్పబడింది — 90 రోజులలో గనుక ఒక సభ్యుడు ఓత్ తీసుకోకపోతే, మళ్ళీ ఆ సభ్యుడు గనుక కోరితే, మళ్ళీ మూడు మాసాలు వ్యవధి ఇచ్చి ఓత్ తీసుకోవల సింది తప్ప నిరాకరించడానికి చట్టములో ఎక్కడకూడా చెప్పబడలేదు; అటువంటి అధికారము లేదు. కాని చీరాల మునిసిపల్ కౌన్సిల్ చాలా అనుచితంగా వ్యవధి గ్రాంటు చేయడంలేదు. "We are refusing to give time to take the oath" అని ఒక రిజల్యూషన్ పాస్ చేసింది. ఆ రెజల్యూషన్ ఫిబ్రవరి 67లో పాస్‌చేశారు. ఆ రెజల్యూషన్ నాకు కమ్యూనికేటు చేయబడింది; సెక్రటరీ నాకు పంపించారు. ఆ తీర్మానాన్ని నేను డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ గారికి మార్చి మొదటి వారంలో పంపించాను. ఈ విధంగా చీరాల మునిసిపల్ కౌన్సిల్‌వారు అక్రమంగా తీర్మానం చేశారు కాబట్టి ఆ తీర్మానాన్ని రద్దుచేయించి నేను అక్కడ ఓత్ తీసుకొని శాసనసభ్యుడుగా ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా ఉండడానికి అర్హత కలుగజేయవలసిందని నేను వారికి వ్రాసుకొన్నాను. నేను మార్చిలో పంపిస్తే నిన్న, మొన్నటివరకుకూడా ప్రభుత్వము వారు దానిమీద ఒక నిర్ణయం తీసుకోలేనటువంటి దుస్థితిలో ఉన్నది. Why they were sleeping over the resolution for 7 or 8 months, I could not understand. ఈ విధంగా పాక్షిక దృష్టితోటి తమకు కావలసిన వ్యవహారాలు చేసుకొంటున్నప్పుడు, ఈ విధంగా ఒక శాసనసభ్యునికి ఒక అక్రమం, అన్యాయం జరిగినప్పుడు, దానిని సవరించవలసిందని అడుగుతూ ఉంటే మంత్రిగారు

ఫైల్స్ అన్నీ తమ బీరువాలో నెలల తరబడి పెట్టుకొని ఆర్డర్సు వేయకుండా, సభ్యులు న్యాయరీత్యా పొందవలసిన, అధికారరీత్యా ఉన్నటువంటి, సాధారణమైనటువంటి మర్యాదను కూడా పొందకుండా చేసేటటువంటి దుస్థితికి ప్రభుత్వము దిగజారి పోతున్న పరిస్థితులలో ఈ చట్టాన్ని తీసుకువస్తే ఎందుకు ఈ చట్టము? మళ్లీ దీనికి ఒక కమిటీ వేసుకోవడం. అందులో మనకు అనుకూలమైనటువంటి వారిని వేసుకోవడం, అన్ని మునిసిపాలిటీస్‌కు సంబంధించిన అధికారాలు ఆ కమిటీకి ఉంటాయి, దానిలో ఎవరైనా రావచ్చు. ప్రభుత్వము యొక్క అభిమానము, ఆదరణ సంపాదించిన ఏ వ్యక్తి అయినాసరే ఎంతటి అధికారాన్ని అయినా పొంద డానికి వీలుగా చట్టాలు సవరించుకొని తనకు సంబంధించిన మనుష్యులను పెట్టుకొని గుత్తాధికారాన్ని తీసుకొని మామూలుగా వ్యవహారము సాగించాలి అనేటటువంటి ఆలోచన తప్ప ఇంకేమీ కనుపించడంలేదు. వాస్తవానికి, నా పట్ల మునిసిపల్ అడ్మి నిస్ట్రేషన్ మంత్రిగారు చేసినటువంటి మాసాల చరిత్ర గనుక ఆలోచిస్తే, న్యాయంగా ప్రివిలేజ్ కూడా తీసుకురావచ్చు. అయితే నేను కాంగ్రెసు సభ్యుడిని గనుక అంత వరకు వెళ్ళలేదు. అంతకు తప్పితే ఎందుకు ఈ చట్టము? ఎన్నికలు ఎందుకు పెట్టకూడదు? ఒక కార్పొరేషన్ అని పేరుపెట్టిన తరువాత, మునిసిపాలిటీ అని పేరు పెట్టిన తరువాత, పంచాయితీలలో మైనర్ పంచాయితీ, మేజరు పంచాయితీ అని పేరుపెట్టిన తరువాత మరొక పేరుపెట్టి ఒక సంస్థ నిర్మాణము చేయి, అంతే తప్ప ఇదేదో కొత్తగూడెముకు మాత్రం వర్తిస్తుంది అనేదిమాత్రం కల్ల. ఎందుకంటే ఈ బిల్లు విశాలంగా ఉంది. ఈ రోజున కొత్తగూడెం అవుతుంది. రేపు ప్రొద్దున గూడూరు వద్ద మరొక పోర్షన్ అవుతుంది. ఎల్లుండి ప్రొద్దున సికింద్రాబాద్ కార్పొ రేషన్ సరిహద్దులలో ఇవతల 4 ఫ్యాక్టరీలు ఏర్పడితే లేక 4 మైన్స్ ఏర్పడితే మళ్ళీ అక్కడకూడా ఇది వర్తింపజేస్తారు. రాష్ట్రం మొత్తంమీద తమకు ఎక్కడెక్కడ కావాలో అక్కడంతా తమ అధికారాన్ని విస్తరింపజేసుకోడానికి ఈ చట్టము తప్ప ఇది కొత్తగూడెముకు మాత్రం పరిమితమవుతుందని అనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే ఏ లోకల్ అథారిటీ నుంచి అయినాసరే ఏ ఏరియానైనా మినహాయించ డానికి ప్రభుత్వము అధికారము తీసుకొంటుంది. అందువల్ల ఇదేదో కొత్తగూడెముకు మాత్రం పరిమితమై ఉంటుంది, ఇక్కడమాత్రం నామినేటెడ్ కమిటీ ఉంటుంది, ఇక్కడ మాత్రం మునిసిపాలిటీల చట్టానికి లోబడిన యావత్తు అధికారాలు యీ నామినేటెడ్ కమిటీకిఉంటాయి అనేటటువంటిది ఏమీలేదు. అవసరమైనటువంటి ప్రతిచోటకూడ ప్రభుత్వము ఈ చట్టాన్ని తీసుకొని రేపు గూడూరులోకూడా పెట్టవచ్చు. అక్కడ అవుట్‌స్కర్ట్స్‌లో, రేపుప్రొద్దున మంగళగిరి అవుట్‌స్కర్ట్స్‌లో పెట్టవచ్చు. ఈ విధంగా ఎక్కడైతే పరిశ్రమలు వ్యాప్తిచెందుతున్నాయో, ఎక్కడైతే మైనింగు ఆపరేషన్సు ఉన్నాయో, మరి ఇతర కారణాలవల్లగాని, ఎక్కడైతే కొంతమంది జనము చేరుతారో అలాంటి ప్రతి ప్రదేశంలోకూడా తమ అధికారాన్ని స్థాపించుకోడానికిచేస్తున్నారు తప్ప యిది మరొక చట్టముకాదు. అందువల్ల దయచేసి ప్రజాస్వామిక సూత్రాలను ఆధారము చేసుకొని మన చట్టాలను సవరించడానికి మనము ప్రయత్నము చేయాలిగాని

గుత్తాధికారాన్ని నియంత్రించే అధికారాన్ని తీసుకొనే ఘోషలో మనసు పెట్టడం న్యాయంకాదు అని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Speaker in the Chair

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, కొత్తగూడెం నా నియోజక వర్గములో చేరిన ప్రాంతము. లక్ష జనాభా కలిగినటువంటి గ్రామం. దానికి ఈరోజు మోక్షము కలిగింది అంటే ప్రభుత్వాన్ని నేను ఎంతో అభినందిస్తున్నాను. ఎన్నో సంవత్సరాలు అయింది. చుట్టుప్రక్కల ఎన్నో పంచాయితీలు అయినాయి కాని అక్కడ ఎప్పటినుంచో ఆ కాలియరీ ఆఫీసర్ల యాజమాన్యంలోనే ఆ బీద ప్రజానీకం అనేకమైన బాధలు పడుతున్నారు. మంచినీళ్ళ వసతి సరిగా లేదు, ఎలక్ట్రిసిటీ ఇవ్వరు, మరి రోడ్లు ఆ కూలీలకు సరిగా ఏర్పాటుచేసే పద్ధతి లేదు; ఆ మేనేజిమెంటుతో. అటువంటిచోట యీ రోజు మోక్షం కలిగింది. అందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. పోయిన అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు, మునిసిపాలిటీస్ మంత్రిగారు వీరికి మనవిచేస్తే ఇప్పుడు తీసుకువచ్చారు. అయితే మరీ ఆ కాలియరీ ఆఫీసర్లనే సభ్యులుగా పెట్టి వాళ్ళకే యజమాన్యం ఇచ్చే పద్ధతి మాత్రం లేకుండా చూడవలసిందని మంత్రిగారిని సవినయంగా కోరుతున్నాను. ఎందుకంటే వాళ్ళు అక్కడ అనేకమైన ఇళ్లు కట్టుకున్నారు. ఆ కంపెనీలో పనిచేసేటటువంటి ఆఫీసర్లు, వాళ్ళ బంధువులు. చుట్టాలు పేర్లతో అనేకమైన ఇళ్లు కట్టుకోవడం దానిలో బిజినెస్ ఏర్పాటుచేసుకోవడం ఇట్లాంటి వ్యవహారాలు చేయడం కూడా ఈ మేనేజిమెంటు చేస్తున్నది. వాటిని కిరాయికి ఇవ్వడం, అక్కడ బొగ్గు త్రవ్వుకోవడం జరుగుతూ ఉంది. లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేసేటటువంటి ప్రభుత్వము ఈ రోజువరకు అంటించుకోకుండా వూరుకున్నది అంటె చాలా ఆశ్చర్యకరమైన విషయం. పూజ్యులు, పెద్దలు గోపాల కృష్ణయ్యగారు చెప్పినట్లుగా పంచాయతీ లేనటువంటి ఏరియాలకు కాలియరీకి చుట్టుపట్ల ఉన్నటువంటి పంచాయతీలలో మరి యీ కొత్తగూడెముకు ఏదో ఒక బోర్డు ఏర్పాటు చేస్తామని అంటున్నారు. ఏ మాత్రము ఏరియా దిగబడకుండా ఆ ఇళ్లు, ఆ స్థలాలు పోకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇంకొక చిన్న విషయము; యీ కాలియరీ ఆఫీసర్సు గురించి; వారు చేసిన అన్యాయాలను గురించి—మరి ఇదివరకు వారు కట్టినటువంటి ఇళ్లు ఉన్నాయి. చిన్న చిన్న రోడ్లు వారు కొన్ని వాళ్లు వేసినవి ఉన్నాయి. ఇవన్నీకూడా దృష్టిలో పెట్టుకొని బోర్డు ఏదో పెడుతున్నారు అనుకోండి. మునిసిపాలిటీ ఆక్టు ప్రకారముగా దానికే యీ అధికారాలన్నీ సంక్రమించి ఉండాలనే పద్ధతిలో ఏర్పాటుచేయాలని మంత్రిగారిని కోరుతూ వారు తొందరగా ఇది తీసుకు వచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను, సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ యాక్టును సవరించేటటువంటి బిల్లు ఇది. దీనికి ఆమోదముద్ర రీజినల్ కమిటీవారు వేసినారు. ఇక మన మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ శాఖవారు దీనిని చంకలు కొట్టుకొంటూ అమలులో పెడుతుంది అన్నమాట. మన రాష్ట్రి పరిపాలనలో యీ మునిసిపల్ పరిపాలన సాగుతున్నంత గుడ్డి దర్బారు విధానము మరి దేంట్లోను లేదు. చట్టం మంచిదే, దాని ఉద్దేశాలు మంచివే. దానికి చేసే సవరణలు మంచివే. కాని దాంట్లో ఉన్న ఉద్దేశ్యాన్ని సమగ్రంగా, సక్రమంగా అమలులో పెట్టటానికి యీ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్

పూనుకొంటున్నదా అంటే ససేమిరా పూనుకోవటంలేదు. మైనింగ్ ఏరియాస్, ఇండస్ట్రియల్ ఏరియాస్ ప్రయివేట్ మేనేజ్‌మెంట్ చేతిలో ఉన్నవి కాబట్టి వాటిని దీంట్లో కలుపుతున్నాము అని చెబుతున్నారు. అయితే అక్కడ ప్రజలచేత ఎన్నుకోబడిన వారు దానిని చూడాలి అని చెప్పటానికి వీలులేదా, అని అడుగుతున్నాను. పురచేయి తీయి, ఎడమచేయి పెడతానన్నట్లు దానికి వేరే కమిటీ ఎందుకు ? వీటి ప్రక్కన మునిసిపల్ కౌన్సిల్ ఉంటుందికదా. వాటిలో ప్రజంచేత ఎన్నుకోబడినవారు ఉన్నారు కదా. వీటిని వాటిలో కలిపేటప్పుడు వారు దానిని చూడాలి అని చెప్పేబదులు, వాటికి వేరే కమిటీ ఎందుకు ? ఎందుకు ఈ తిక్క వ్యవహారము నడుస్తున్నదని అడుగుతున్నాను. పూర్వం బ్రిటిష్‌వారి కాలంలో-రిప్పన్ టైమ్‌లో మనకు స్వపరిపాలన నేర్పటానికి స్థానిక స్వపరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టారు. కాని ఇపుడు స్వాతంత్ర్యం వచ్చిన 20 సంవత్సరాలలో మునిసిపల్ ఎడ్మినిస్ట్రేటివ్ సిస్టమ్ అంతా ఒక గుడ్డి దర్బారు క్రింద ఉండి, చేసిన చట్టంలోని ఒకటీ కూడా అమలులో లేకుండా దొంక తిరుగుడు విధానంక్రింద పనిచేస్తున్నది. అసలు ఇపుడు ఇది ఎందుకు తీసుకువచ్చారు ? మళ్లీ ముగ్గురు ఎన్నుకోవాలా ? పార్టీలా ? పోటీలా ? అక్కడ మునిసిపల్ కౌన్సిల్ ఉన్నది కదా, వాటినే కౌన్సిల్ ఎడ్మినిస్ట్రేట్ చేయటానికి లోపం ఏమి ఉన్నది ? మునిసిపాలిటీలలో చాలా కమిటీలు ఉన్నవి. ఎగ్జిక్యూటివ్ కమిటీ ఉంది ; మునిసిపల్ టౌన్ ప్లానింగ్ కమిటీ ఉంది. అనేక రకాల కమిటీలు, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ, అడ్‌హాక్ కమిటీలు ఉన్నవికదా. అవి మేనేజ్ చేస్తాయి కదా. ఇవాళ సదుద్దేశంతో డెమోక్రటిక్ ప్రిన్సిపుల్‌తో మునిసిపల్ పరిపాలన సాగుతున్నదా అంటే-నా అనుభవంలో-లేనేలేదు. డైరక్టరేట్‌కు కాగితం పంపిస్తే బుట్టదాఖలు చేస్తున్నారు. దీనిని సరిగా అదుపుపెట్టాలి అనే అంశంలో మంత్రిగారుగాని, ప్రభుత్వం గాని ఏమి చేస్తున్నారని నేను అడుగుతున్నాను. ఈ బిల్లు విషయంలో వేరే కొత్త కమిటీలు అవసరంలేదు. ఈ కొత్త కమిటీలు సవ్యంగా పనిచేస్తున్నవో లేదో చూడటానికి వేరే ఏర్పాట్లు అవసరంలేదు. మునిసిపల్ ఏరియాకు అనుకొని ఉన్న మైనింగ్ ఏరియాలు, ఇండస్ట్రియల్ ఏరియాలు ప్రస్తుతం ప్రత్యేక మేనేజిమెంట్‌లో ఉన్నవాటిని తీసుకువచ్చి ఆ మునిసిపాలిటీలో భాగం క్రింద కలిపినపుడు-అవి కూడ మునిసిపల్ కౌన్సిల్‌కు అప్పగించాలి. టాక్స్ కలెక్షన్‌గాని, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ కాని సరిగా జరుగుతున్నాయో లేదో చూసే పరిస్థితి ఆ కౌన్సిల్‌కే అప్పగించాలిగాని-యీనాడు ఇటువంటి పేచ్‌వర్క్‌వల్ల మునిసిపల్ స్వపరిపాలన విధానం బాగుపడదని భావిస్తున్నాను.

శ్రీ ఎన్. వెంచురామనాయుడు :— ప్రస్తుతం అక్కడ మునిసిపాలిటీగాని, పంచాయితీ కాని ఏమీ లేదు.

శ్రీ పి. వి. కె రావు :— అయితే ఇపుడు అది గాలిలో ఉన్నదన్నమాట. ఇప్పుడు వాటిని మంత్రిగారి పోర్టుఫోలియో క్రిందకు తీసుకొంటామంటాడు. వారి ఉద్దేశ్యం మంచిదే. అయితే అది మునిసిపల్ యాక్టు క్రింద మునిసిపల్ ఏరియాలోకి వచ్చింది కాబట్టి అది కౌన్సిల్ ఎడ్మినిస్ట్రేషన్ క్రింద పెట్టండి. అలా పెట్టకు ఎందుకు తట్టలేదని అడుగుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :— మైనింగ్ యొక్క క్రింద ఆ ఏరియా ఆ కంపెనీ వారికి హేండోవర్ చేయబడింది వారు రోడ్స్ వేశారు. వాటర్‌వర్క్స్ వేశారు. అవన్నీ ఇపుడు వచ్చేటటువంటి యీ కమిటీకి వశులు పడుతుంది.

శ్రీ సి. వి. కె. రావు :—మైనింగ్ యొక్క క్రింద అది అట్లా ఉండవచ్చును. మరీ, ఇందులో ఇండస్ట్రియల్ ఏరియాస్ అని కూడ అన్నారు కదా. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఉన్నవి. ఇండస్ట్రియల్ ఏరియాస్, మైనింగ్ ఏరియాస్ — యీ రెండు మునిసిపాలిటీలలో కలుపుతున్నాం అన్నారు. ఇప్పుడు కలపటాన్ని నేను క్వశ్చన్ చేయటం లేదు. మున్సిపల్ స్వపరిపాలనా విధానంలో కంటిగ్యుయస్ ఏరియాస్, మైనింగ్‌యొక్క క్రింద మైనింగ్ మేనేజ్‌మెంట్ క్రింద ఉన్నటువంటి ఏరియాస్, ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంట్ క్రింద ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాస్ ఆ మునిసిపాలిటీలో, కలుపుకోవాలన్నప్పుడు — ఆ ప్రాంతాల్లో ఉన్న స్కూల్సుపైన, హాస్పటల్స్‌పైన పెత్తనం, ఆ రోడ్స్ వగైరా వాటిపైన పెత్తనం ఆ మునిసిపల్ కౌన్సిల్‌కే అప్పగించటానికి మీరు ఎందుకు దూరదృష్టితో ఆలోచించలేదని అడుగుతున్నాను. అయితే దానికి వేరే కమిటీ పెట్టి సమగ్రమైన దృక్పథంతో మునిసిపల్ కౌన్సిల్ పనిచేయటానికి సహాయపడేటట్లు మీరు చేయాలి. ఇవాళ స్థానిక స్వపరిపాలనా విధానంలో చకింగ్ అథారిటీస్ ఉన్నవి; గవర్నింగ్ అథారిటీస్ ఉన్నవి. డైరక్టర్ దగ్గరనుండి కలెక్టర్ వరకు స్థానిక స్వపరిపాలనా విధానాన్ని సరిగా పనిచేయించటానికి పూనుకోకుండా ఉన్నారని గొడవ ఉన్నది. ఇపుడు కొత్తవి పెడుతున్నారు. రేపు అవి సరిగా పనిచేయకపోతే "ముందు ఉన్న మైనింగ్ ఏరియాస్, ఇండస్ట్రియల్ ఏరియాస్ మేనేజ్‌మెంట్స్‌యే బాగా పనిచేశారు; యీ కొత్త కమిటీలు పనిచేయలేదు" అని అక్కడి ప్రజలు భావించి, ప్రభుత్వానికి అపవాదు వస్తుంది కాబట్టి నేను యీ విషయం నొక్కి చెబుతున్నాను.

శ్రీ టి. ఎన్. మూర్తి (వరంగల్) :—అధ్యక్షా, నేను యీ మధ్యనే కొత్తగూడెం వెళ్లి చూడడం తటస్థించింది. ప్రస్తుతం కొత్తగూడెం కోసం ఏర్పాటు చేశామని చెబుతున్నారు. కొత్తగూడెం చాలా పెద్ద జనాభా కలిగిన పట్టణము. లక్షమంది ప్రజలు అక్కడ నివసిస్తున్నారు. ఇంతవరకు అక్కడ మునిసిపాలిటీగాని, లోకల్ గవర్నమెంటు సంస్థగాని ఏర్పాటు చేయబడలేదు. ఈ రోజువరకు అది పూర్తిగా మైనింగ్ అథారిటీస్ చేతుల్లో ఉండి. అక్కడి వారికి అనేక అసౌకర్యాలు ఏర్పడ్డాయి. అక్కడ వాళ్లు ఇళ్లు కట్టుకొన్నారంటే—అది వాళ్ల స్వంతంకాదు వారు భూమి లీజుకు తీసుకొని ఇళ్లు కట్టుకొన్నారు. రేపు పొద్దున మైనింగ్‌వారు వెళ్లిపొమ్మంటే, వారు కొంపలు పీక్కొని పోవాలి తప్ప వారు అక్కడ ఉండే అస్కారముకూడ లేదు. వారి ఇండ్లకు ఎలక్ట్రిసిటీ సప్లయి లేదు. మైనింగ్‌వారి దయాదాక్షిణ్యంపైన అక్కడ రోడ్స్ వేయడమన్నది ఆధారపడి ఉంటుంది ఈ నోటిఫైడ్ ఏరియాస్ యొక్క ఇక్కడ తీసుకురావటం చాలా సంతోషించతగ్గ విషయము. అయితే అక్కడ ఎలక్టెడ్ మునిసిపాలిటీ బదులు, దానికి నామినేటెడ్ బాడీ పెట్టటం చాలా అన్యాయంగా ఉన్నది. అక్కడ 30, 40 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఏరియాస్- మునిసిపల్ ఏరియా మధ్యలో ఉన్నప్పుడు- ఆ కార్మికులు తమ ఓటు హక్కును వినియో

గించుకొంటున్నారు. హైదరాబాద్ చుట్టూ ఇండస్ట్రియల్ ఏరియాస్ ఉన్నవి. వాటిని మునిసిపాలిటీలో కలుపుతున్నప్పుడు _ వారు వోటింగ్ హక్కు సంపాదించుకొంటున్నారు. ప్రత్యేకించి కొత్తగూడెంలో మీరు ఏర్పాటుచేయబోయే కమిటీని ఎన్నుకొనటానికి అవకాశం లేకుండా, వారియొక్క వోటింగ్ హక్కును ఎందుకు నిరాకరించాలని అడుగుతున్నాను. అక్కడ ఎలక్టెడ్ బాడీ పెడితే ఏమి అయింది? వచ్చే నష్టం ఏమిటి? 2, 2 ప్రకారం నామినేట్ చేసినపుడు ఆరేడుగురు గవర్నమెంట్ అధికారులైతేనేమి, మైనింగ్ అధికారులైతేనేమీ వస్తారు. ముగ్గురు మాత్రం నాన్ అఫిషియల్స్ వస్తారు. వారుకూడ నామినేటెడ్, వారు నామినేటెడ్ మెంబర్స్ అయినపుడు—మునిసిపాలిటీలో తమయొక్క అభిప్రాయం గట్టిగా చెప్పటానికి తగిన స్తోమత కలిగిన మనుష్యులు రావటం కష్టం అవుతుంది. వారియొక్క నామినేషన్ మీద, వారి మంచితనం మీద ఆధారపడి వస్తారు కనుక—తమ మెంబర్‌షిప్ ఎక్కడ పోతుందోననే భయంతో వారి వెనకాల వీరు బుర్ర ఊపటం తప్ప వారు తమకున్న అభిప్రాయాలు గట్టిగా చెప్పటం కష్టం అవుతుంది. దీనిలో ఎలక్టెడ్ ప్రిన్సిపల్ పెట్టకపోతే నామినేషన్ పద్ధతి పెడితే—అది పనిచేయటం కష్టమవుతుందని మనవి చేస్తున్నాను. అక్కడ మైనింగ్ అథారిటీస్ చెప్పినదానికి, అఫిషియల్స్ చెప్పిన దానికి వీరు ఎస్-అనేవారు తప్ప-గట్టిగా మాకు అది కావాలి అని కోరే వారుఉండరు. కనుక

తప్పకుండా అక్కడ ఎలక్షన్స్ పెట్టమనండి. అక్కడ ఉన్న 30, 40 వేలమంది కార్మికులకు లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌లో వోటుచేసే హక్కు లేకుండా ఉండటం మంచిది కాదు. తప్పకుండా దానికి ఎలక్షన్స్ పెట్టాలని కోరుతున్నాను. ఇంకొక విషయము—అక్కడ ఉన్నటువంటి రోడ్స్ ఎవరి ప్రాపర్టీ? ఆ ఏరియా మీరు నోటిఫై చేశారు. ఇపుడు వారికి అప్పగించారు. కాని ఇపుడు ఆ ప్రాపర్టీ అంతా మైనింగ్ కంపెనీది. అది ఫలానా వారి ప్రాపర్టీ, ఆ ప్రాపర్టీ బాగు చేయటానికిగాని, ఎక్స్టెండ్ చేయటానికి గాని, రిపేర్ చేయటానికిగాని సర్వాధికారాలు యీ కమిటీకి ఉన్నవి అనే విషయాలు దీనిలో స్పష్టపర్చకపోతే _ రేపు మైనింగ్ అధికారులకు ఫలానా రోడ్ తమకు ఇన్‌కన్వీనియంట్‌గా వేశారని తోచినా—ఇక్కడ వేయటానికి వీలులేదు_అని వారు కొట్టిపారేసే అధికారం ఉంటుంది. అందువల్ల దానిమీద ఉన్న సర్వాధికారాలు పూర్తిగా యీ కమిటీకి ఇవ్వవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందువల్ల దానికి ఎలక్టెడ్ కమిటీని పెట్టి, యీ అధికారాలన్నీ వారికి సంక్రమింపజేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. The Government may any time, cancel any notification issued under this Act. ఒక వేళ ఈ notification disprove చేసి వాళ్ళను complete గా మునిసిపాలిటి క్రింద convert చేసి ఎలక్షన్లు అవి పెట్టే పద్ధతిలో దానిని cancel చేస్తే అభ్యంతరం లేదుగాని మళ్ళీ retrogressive step లో వెళ్ళడానికి, మాకు నచ్చలేదు ఈ body అని, notification withdraw చేశామని, మళ్ళీ mining authority కి అప్పజెప్పి cancel చేసే ప్రమాదం కూడ ఈ notification లో ఉన్నది. అందుచేత progressive గా ఉండేలాగా దీని మునిసిపాలిటీలో ముందుకు వెళ్ళే step క్రింద దీనిని ఉపయోగించాలిగాని, మళ్ళీ వెనకకు వెళ్ళే పరిస్థితి చేయకూడదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :— దూరెక్కడా, జిల్లాయి, యింకా all over India యిదే pattern మీద ఉన్నాయి. ఇందులో ఏదో మళ్ళీ వెనకకు పోతాము అనేది కాదు. దీని ముఖ్యోద్దేశం Industrial growth చేయడం, civic population కు amenities తగ్గకుండా చూడడం, labour యొక్క welfare చూడడం. ఈ మూడు దృష్టులు కలిపి సమన్వయ పరచి చేస్తున్నారే తప్ప యిది retrogressive step కాదు. ఇది కేవలం మనమే చేస్తున్నాము అనవద్దు. All over India యిటువంటివి ఉన్నవి.

శ్రీ కె. గోవిందరావు :— విశాఖపట్టణం ప్రక్కన ఉన్నటువంటి industrial area అంతా మునిసిపాలిటీలో భాగంగా ఉన్నది. అక్కడ వున్నటువంటి citizens అందరికి ఓటింగ్ హక్కులు వచ్చినాయి. మునిసిపాలిటీలో భాగంగా వున్నారుగదా దానిని seperate గా township క్రింద పెట్టాల్సిన అవసరం ఏమి వున్నది? మామూలుగా మునిసిపాలిటీకి constitute చేసినట్లే elected body ఉండనివ్వండి.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—Rural area అంతా, exact popula ion దీనికి సంబంధం లేదు. కొత్తగూడెంలో industrial area whole area 6 వేల మైళ్ళు mining క్రింద ఉన్నది. కొత్తగూడెం కొద్ది population తప్ప మిగతా అంతా వాళ్ళ చేతిలో ఉన్నది.

(Mr. Speaker in the Chair)

డాక్టర్ టి యస్. మూర్తి :—ఈ Act కొత్తగూడెంకోసం పెట్టారు. చాల సంతోషమే. రేపు ప్రొద్దున industrial areas ఎక్కడెక్కడ వున్నవో అవన్నీ ప్రస్తుతం మునిసిపాలిటీలో notified area కాదు అని తీసివేస్తే ప్రమాదం.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు : —అదేమి జరగదు. Industries అన్నీ తీసివేస్తే మునిసిపాలిటీస్ కూడ ఉండటానికి వీలులేదు. Industries ఉంటేతప్ప ఆర్థిక స్తోమత ఉండనే వుండదు. అవన్నీ ఏమాత్రంకూడ సామాన్యంగా జరగనే జరగవు.

శ్రీ కె. మునుస్వామి :— అధ్యక్షా. Industrial area కు separate Municipality తీసుకురావడం ఉద్దేశ్యం చాలా బాగా వున్నది. అయితే separate గా తీసుకురావలసిన అవసరం ఎందుకు వచ్చినదనే విషయం ఆలోచిస్తే it is merely by representation of the labour people of the locality. మేము కొత్తగూడెం ప్రాంతం వెళ్ళినప్పుడు జరుగుతున్నటువంటి అన్యాయాలు చూశాము. అక్కడ colonies ఉన్నాయి. అక్కడ cent percent labourers ఉన్నారు. Official rank లో వున్నవారి quarters కు electricity యిస్తున్నారు. Labour colonies కు streets లో lights వేశారుకాని ఆ యిండ్లకు lights యివ్వడం లేదు. ఎందువల్లనంటే అక్కడ నిర్వహించేటటువంటి body లేదని colonies వారుగాని, companies వారుగాని వాటిని గుర్తించకుండా ఉండిపోతున్నారు. మాకు ఈ amenities లేవు.

water facilities లేవు. వాటన్నిటిని కల్పించడానికి మాకు ఒక bod అవసరము వాళ్ళు represent చేయబట్టి యిలాంటివి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషం. కాని cooption అనడంతోనే చిక్కు వచ్చినది Nominate చేసినట్లయితే ఎవరైతే బాధపడుతున్నారో ఎవరైతే amenities లేవు అని represent చేస్తున్నారో వాళ్ళ categories లోనుంచి representations రావడం తక్కువ. ఇంకె వరకో ఏ officials కో ఎక్కువ ప్రాధాన్యత పోతుంది వీళ్ళకు యిష్టంవచ్చినవారిని, వాళ్ళకు అనుకూలమైన వారినే అందులో తీసుకోడానికి ఉ.డేటప్పుడు కష్ట సుఖాలను, వీళ్ళకు కావలసిన అవసరాలను నిక్కచ్చిగా ధైర్యంగా, భయపడకుండా represent చేయ గలిగిన member nomination ద్వారా రావడానికి వీలు లేదు. ఎలక్షనులో అయితే, మనకు ఈ కష్టాలు ఉన్నాయి. ఈ amenities మనకు లేవు, అని దానిని represent చేయడం కోసం నేను పెడుతున్నాను. నాకు వోట్ యివ్వండి అని అడుగు తాడు. దాని ద్వారా ఎందుకు ఈ representation అవసరమో public కు తెలుస్తుంది. కనుక యిది election ద్వారా యిచ్చినట్లయితే ఎక్కువ strong గా ఉంటుందని మనవి చేస్తూ, ఆ విధంగా సవరించాలని కోరుతున్నాను

Sri G. Sivaiah: -Mr. Speaker, Sir, it is very clear that the Government want to take certain areas and to develop. As far as the idea is concerned, we certainly welcome it. But here, there is a distinction in these matters. The Government may notify any local area as a notified area. If any local area has been notified as a local area, then two systems of taxation can be applied there. In all mining areas taxes etc. according to the Central Act should be collected. In a non-mining area, taxes according to the Municipal Act have to be imposed This is the distinction that the government wants to make very clear. We welcome the move to declare any notified area, but the way in which local area has to be governed is one thing that worries us. Government do not like to have a democratic institution in the local areas that would be notified by the Government. They only want a dictator-ship-like council that could be nominated by the Government for that area. It is not known to any parliamentary democracy. We are adopting democratic institutions everywhere. Why should we not adopt the same method even here in the local notified areas? I would like to bring some analogy, Sir. There is the Tirumala-Tirupathi Devasthanam i.e. Seven Hills Though there is the panchayat board, that is exclusively under the management of T.T D. and the Executive Officer is the Chairman. They do not collect any tax from anybody. It is the T. T. D. who invest the entire amount for the development of the area. That could be tolerated. In these parts you are going to collect taxes from people either under the Central Act or under the Municipal Act. When you have made that provision to collect taxes from people, is it not your duty to introduce a democratic election system in the local area? Therefore, I totally oppose the way in which they want to appoint a committee to run the administration of the locality. If this continues, Sir, it will be a very serious matter that is likely to be led to other areas also.

శ్రీ కె. రామనాధం (మునిపల్లి) :—అధ్యక్షా, Notified areas Bill తీసుకురావడం మంచిదేగాని దీనిలో వీరు ఉద్దేశించిన పరిపాలన పద్ధతిమాత్రం చాల లోపభూయిష్టంగా కన్పిస్తూ ఉన్నది. ఇందులో యితర మునిసిపాలిటీస్‌వలె యిక్కడ కూడ ఎన్నుకోబడిన సభ్యులద్వారా పరిపాలన జరిపించడానికి అభ్యంతరం ఎందుకు వుండాలో నాకు అర్థం గావడంలేదు. దానిలో అవసరం అయ్యేటట్లయితే Minimum company తరఫున ఒకరిద్దరి nomination కు అవకాశం వుంచుకున్నప్పటికీ మిగతా సభ్యులందరూ elect అయినవారే పరిపాలన జరపటం చేసేటట్లయితే యితర area లలో ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు కలిగించినట్లుగానే ఈ area లో కూడ కలిగించే అవకాశం ఉంటుంది Nomination విషయంలో 389 (a) amend చేస్తున్న section లో not less than two but not more than four shall be officials Not less than 2 but not more than 4 shall be persons representing the mining, industrial management. And not less than 2 but not more than 4 shall be representing employees of that management. అని చెప్పినదానినిబట్టి minimum ఏమగా గవర్నమెంటు నిర్ణయించినట్లయితే Government officials Mining Industrial management representations employees representations ఆరుగురు ఉంటే, Local గా ఉన్న వాస్తవ్యులనుండి ఒకరు మాత్రమే ఎన్నికై వచ్చే అవకాశం కన్పిస్తూ ఉన్నది. అ విధంగా కాకుండా మొత్తం అంతా nominated body అయితే పూర్తిగా గవర్నమెంటువారి ఆధీనంలో ఉన్నవారే వుండి నడిపించే పద్ధతిని తొలగించి మొత్తం అంతా ఎన్నిక జరపాలి, ప్రభుత్వం తరఫున యిద్దరు nomination అవసరం లేదు. అవసరం అయ్యేటట్లయితే ఒక representative ను nominated గా ఉంచి మిగతా సభ్యులంతా ఎన్నికై పరిపాలన జరిపేటట్లుగా చేస్తే చాలా బాగా వుంటుంది. "Restrictions and conditions, subject to which the committee may perform its functions also." అని చాల wide గా ఉన్నది. దానిప్రకారం ఏ ఏ restrictions ప్రభుత్వం వారిమీద విధించబోతున్నదో. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం ఏ ఏ అధికారాలను పొందాలని కోరుతూ ఉన్నదో ఆ నిర్ణయం లేకుండా చాల wide గా పెట్టి ఈ powers అన్నీ ఈ కమిటీకి లేకుండా పూర్తిగా ప్రభుత్వమే తీసుకొనే అవకాశంకూడ ఉన్నది. కనుక ఈ లోపాలను తొలగించాలని ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, కౌన్సిల్ డెఫినిషన్ మార్చకుండా వుంచారు యీ బిల్లులో. How can there be another council which will be deemed as council ? ఢిల్లీలో వున్న మెట్రోపాలిటన్ కౌన్సిల్ వున్నది. సెంట్రల్ గవర్నమెంట్ సుపీరియర్ అథారిటీ ; మెట్రోపాలిటన్ కౌన్సిల్ పని చేసేటటువంటిది. అదే మాదిరిగా యిక్కడ రన్ చేయాలనే వుద్దేశంతో—యీ నామినేటెడ్ బాడీ ద్వారా యిది జరగాలని చేసినప్పుడు —It is impossible for any nomination unless there is a reservation for local body also. The third point is-you have now District Development Commissioner, a Development Board. Why don't you authorise a man to do it.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—అధ్యక్షా, దీనిపై పదిమంది గౌరవ సభ్యులు మాట్లాడినారు. ఈ నోటిఫైడ్ ఏరియా కమిటీ ఏర్పాటులో ఎన్నికల విధానం ఎందుకు

ప్రవేశపెట్టలేదు; నామినేషన్ విధానం ఎందుకు ప్రవేశ పెట్టారని ఎక్కువ మంది ఆక్షేపణ తెలియబరచారు. ముఖ్యంగా యీ నోటిఫైడ్ ఏరియాకు సంబంధించినంత వరకు ఎన్నికలు జరపకూడదని ఎవరి వుద్దేశమూ కాదు. కాని, అక్కడ వుండే ప్రత్యేకమైన పరిస్థితులనుబట్టి — అక్కడ సింగరేణి కాలరీస్ వారు దాదాపు ఆరు వేల ఎకరాలు సుమారు నూరు సంవత్సరాల వరకు కౌలుకు తీసుకున్నారు ఆ భూమి వారి స్వాధీనంలో వున్నది. వారక్కడ కొన్ని రోడ్లు వేయడం, నీటి సరఫరా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆ విధంగా వారు కొంత డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ అమలు జరపడం జరిగింది. అందువలన, వారినుండి కొంత సహాయాన్ని కూడా తీసుకోవలసి వున్నది: వారి సహకారం కూడా తీసుకోవలసి వున్నది. అంతే గాక, అక్కడ మేనేజ్‌మెంట్, లేబర్, ప్రజల సహకారం కూడా తీసుకోవలసి వున్నది. అందువలన, ఎన్నికలు పెట్టి లేనిపోని తగాదాలను వారి మధ్య తీసుకు రావడం భావ్యం కాదు. ఆ విధంగా ఆలోచించడం జరిగింది తప్ప, ఎన్నికల విధానం అక్కడ ఏర్పాటు చేయడం అనవసరమని ప్రభుత్వం భావించలేదని అనుకో కూడదని, యిందులో యింకొక విధమైన, అనుమానించవలసిన అంశం కూడా ఏమీ లేదని నేను గౌరవ సభ్యులకు మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎన్నికలు పెడితే తగాదాలు అంటున్నారు... ఎన్నికలంటే తగాదాలనా? నేను ఆ వర్డ్‌కు అబ్జెక్షన్ తెలుపుతున్నాను.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— మేనేజ్‌మెంట్ లేబర్ మధ్య అభిప్రాయ భేదాలు లేకుండా సక్రమంగా, సమన్వయంతో ఎటువంటి అవరోధాలూ లేకుండా పనులు జరగడానికి యీ విధంగా ఆలోచించడం జరిగింది. అక్కడ ఎక్కువ బీద ప్రజానీకం వున్నారు. వారికి ఎక్కువగా అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసిన అవసరమున్నది. ఇక్కడ వారికి ఏ మాత్రం సౌకర్యాలు జరగలేదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని యీ విధంగా చేయడమే తప్ప తక్కిన మునిసిపాలిటీలలో వలె యిక్కడ ఎన్నికలు జరపకూడదని ప్రభుత్వ ఉద్దేశం కాదు. ప్రభుత్వం వేరే యింటరెస్ట్‌తో యీ విధంగా చేస్తున్నదని అనుకోకూడదని కూడా నేను మనవి జేస్తున్నాను. స్టేటులో యింకా యిండస్ట్రీస్ చాలా వున్నాయి; ఆ ఏరియాస్‌లో కూడా అట్లాగే పెడతారా? అనే అనుమానం వెలిబుచ్చారు. ఇక్కడ ప్రత్యేకమైన పరిస్థితులు వుండడం చేత యీ విధంగా చేయడం జరుగుతున్నది తప్ప అన్నిచోట్లా ఆ విధంగా చేయాలని ప్రభుత్వ ఉద్దేశం కాదు. ఆ విధంగా అయితే యింక మునిసిపాలిటీస్—యిప్పుడున్నవి వుండడానికే వీలు వుండదు. ఆ విధమైన అనుమానమేమీ పెట్టుకోవలసిన అవసరం లేదని మనవిజేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అభిప్రాయ భేదాలు వస్తాయి కాబట్టి ఎన్నికలు జరపకూడదని ఉద్దేశమా? భేదాభిప్రాయాలు అంటే ఏమిటో క్లియర్‌గా చెప్పండి.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :— లేబర్‌కు మేనేజ్‌మెంటుకు వారి మధ్య మంచి వాతావరణం వుండాలని. మొదటగా నోటిఫైడ్ ఏరియా కమిటీ పెట్టబోతున్నాం

కాబట్టి వారి సౌలభ్యం కొరకు, శాంతియుతంగా కార్యక్రమాలు జరగాలనే వుద్దేశంతో యిట్లా చేయడం జరుగుతున్నది.

శ్రీ ఎ. మాధవరావు :—మేనేజ్‌మెంటుకు, లేబర్‌కు యీక్వల్ నంబర్ ఆఫ్ ఎలెక్టుబాడీ పెట్టి, కాస్టింగ్ ఓట్ నామినేటు చేసిన వారికి ఎందుకు యివ్వరు ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—ఇప్పుడు కూడా అందరికీ ప్రాతినిధ్యం సరి సమానంగా యివ్వడం జరుగుతున్నది. అన్ని వర్గాలనూ దృష్టిలో పెట్టుకుని సమన్వయ దృష్టితో అందరికీ ప్రాతినిధ్యం యిచ్చి ఎన్నికలు జరపాలనే ఉద్దేశంతోనే చేయడం జరుగుతున్నది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—డెమొక్రటిక్ పద్ధతి తీసివేసి డిక్టేటర్‌షిప్ అమలు జరపదలచుకున్నారన్న మాట.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—నామినేషన్ అంటే డిక్టేటర్‌షిప్ కాదని మనవిజేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నామినేషన్ అంటే వారికి కావలసిన వారిని వేసుకోవడం.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—మాకు అక్కడ బంధువు లెవరూ లేరు. అక్కడి ప్రజానీకానికి సంబంధించిన వారే వుంటారు.

మిస్టర్ స్పీకర్ :—నామినేటు చేసేటప్పుడు ఈశ్వరీబాయిగారికి కావలసిన వారెవరైనా వుంటే వారిని గురించి ఆలోచించండి. (నవ్వులు)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నా బంధువులున్నారని కాదు. డెమొక్రటిక్ పద్ధతిపై ఎందుకు నడవకూడదని అడుగుతున్నాను.

Mr· Speaker :—It is only for some time.

డాక్టర్ టి. యస్ మూర్తి :—"For sometime" అని ఋంములో ఏమీ లేదు.

Sri G· Sivayya :—Mr. Speaker, Sir, one clarification. I presume the nomination will be only for some time, not for all time.

Smt. J. Iswari Bai :—In this industrial era it is the working class who are in majority. Is the Government opposed to working class and there by introducing this anti-labour policy ?

(No reply)

Mr· Speaker :—The question is :

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968 as reported by the Regional Committee be read a second time.

The motion was adopted.

Clause 2

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move :

"In sub-section (2) d (i) of new section 389-A for the words "to be nominated by the Government" substitute the words "to be elected by the registered residents of the local area" and delete items (A), (B), (C), (D). "

"For sub-section (2) (d) (ii) of new section 389-A substitute the following :—

"The Chairman and Vice-Chairman shall be elected from among themselves. "

"For sub-section (2) (d) (iii) of new section 389-A substitute the following :—

"The term of office of the members of the Committee shall be five years. "

Mr. Speaker :—Amendments moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇందులో 'less than seven' అని లిమిటు పెట్టారు. మేనేజ్‌మెంటు, గవర్నమెంటుకు 'less than two', 'less than two' అని, 'less than three' అని యింకొకరికి....అంతే మిగిలేది ఒక్కటి. మేనేజ్‌మెంటు తరపున యిద్దరు, గవర్నమెంటు తరపున యిద్దరు, రిప్రజెంటింగ్ ఎంప్లాయీస్ ముగ్గురు వుండాలన్నారు. ఇంక ప్రజాసీకానికి సంబంధించి ఏమీ అక్కర్లేదన్నమాట. వారి ఉద్దేశం ఏమిటి , ఎందువల్ల యీ విధంగా వ్రాశారు ? తమరు కూడా ఒక క్లారిఫికేషన్ అడిగారు. వారు క్లారిఫై చేశారు. శః అక్కు వున్నవాళ్లు నామినేషనే అని చెప్పారు. ఒక ప్రక్కన డెమొక్రటిక్ యిన్‌స్టిట్యూషన్స్‌ను యీ విధంగా నామినేషన్ ద్వారా ఏర్పాటు చేయడంవలన ప్రజానీకానికి చాలా అన్యాయం చేసిన వారమవుతాము. ఎలక్షన్సు జరిపి, అక్కడ వున్న రిజిస్టర్డు రెసిడెంట్సు ద్వారా ఎన్నుకోబడేట్లు ఏర్పాటు చేయవలసినదిగా నేను కోరుతున్నాను.

రెండవది చైర్మన్, వైస్-చైర్మన్ ఎలక్షన్ ఎట్లా జరపాలనేది యింకా తేల్చుకోలేదు. తరువాత నోటిఫై చేస్తారట నామినేటు చేసినప్పుడు కూడా తమ మనుషులు కాకపోతే చైర్మన్, వైస్-చైర్మన్ తమవారిని పెట్టుకోవడానికి యిది అట్టిపెట్టుకున్నారన్న మాట. ఇది చాలా హైహేండెడ్‌గా, డిక్టెటోరియల్‌గా వున్నది. డెమొక్రటిక్‌గా, ఎలెక్టెడ్ బాడీగా దీని ఏర్పాటు చేయాలని మనవి జేస్తున్నాను.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—ఆ ప్రొసీజర్ అంతా రూల్సులో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎలక్షన్ సంగతి ఏమిటి ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—నామినేషనే.

Mr. Speaker :—The question is :

"In sub-section (2) (d) (i) of new section 389-A for the words "to be nominated by the Government" substitute the words "to be elected by the registered residents of the local area" and delete items (A), (B), (C), (D)."

The amendment was declared negatived.

Some Members of the opposition pressed for a division.

The House then divided thus—

(Ayes. 34; Noes. 82; Neutrals. Nil.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"For sub-section (2) (d) (ii) of new section 389-A substitute the followiug :—

'The Chairman and Vice-Chairman shall be elected from among the mselves.'

"For sub-section (2) (d) (iii) of new section 389-A substitute the following :—

'The term of office of the members of the Committee shall be five years."

The amendments were negatived.

Mr. Speaker :—The question is :

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title.

Mr. Speaker :— The question is :

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

Sri N. Chenchurama Naidu :—Sir, I beg to move :

" That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968 be read a third time."

Mr. Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇప్పటికైనా వారు ఆలోచించి ప్రెశిడెంటును ఎన్నుకొనే పద్ధతి ఏమిటో చెబుతారా? అది వారికి కూడా తెలియదట. సబార్డినేటు లెజిస్లేషనులో ఎప్పుడో వస్తుందట.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—ఇప్పుడు అదేమీ లేదు.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968 be read a third time."

The motion was adopted.

The Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968 as reported by the Regional Committee.

Sri V. B. Raju :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968 as reported by the Regional Committee be read a second time."

Mr. Speaker :—Motion moved.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, రీజినలు కమిటివారు యీ బిల్లులో కొన్ని మార్పులుచేసి పంపించారు. మొట్టమొదట యీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు 1964 సంవత్సరానికి పూర్వం షిక్మీదారులు తమ హక్కును ఎవరికైనా అమ్మినట్లయితే ఆ కొన్నితన హక్కును కాపాడడానికి, రెగ్యులరైజ్‌చేసే అధికారం డెప్యూటి కలెక్టరుకు యివ్వబడింది, కాని, రీజినల్ కమిటీకి యీ బిల్లు వెళ్లినప్పుడు షిక్మీదారు యొక్క హక్కును అమ్మే విషయంలో కాకుండా, షిక్మీదారు పట్టాదారుగా కావలసిన కేసులు ఎన్నో వున్నాయి కనుక యీ బిల్లులో చూపించినట్లుగా నాలుగు సంవత్సరాలే కాకుండా—1968 ఫిబ్రవరితో 4 సంవత్సరములు అయిపోయాయి కాబట్టి—7 సంవత్సరములు పొడగించవలసిందని—అంటే ఆ నాలుగు సంవత్సరాలు కాక యింకొక మూడు సంవత్సరాలు యివ్వవలసిందిగాను, షిక్మీదారులు పట్టాదారులుగా అయ్యేందుకుగాను ఏర్పాటు చేయవలసిందని కొత్తగా ఇందులో ఒక క్లాజు పెట్టారు. అది ఆమోదయోగ్యమైనదే. ఇప్పుడుమనముందున్న బిల్లులో రెండు భాగాలున్నాయి. ఒకటి, ఇదివరకు షిక్మీదారుగావుండి పట్టాదారు సర్టిఫికేటు పొందనివారికి పట్టాదారు సర్టిఫికేటు పొందడానికి యింకా మూడు సంవత్సరాలకాలం ఎక్కువ చేయడం, రెండవది, 1964వ సంవత్సరానికి పూర్వం ఎవరైనా షిక్మీదారు తన హక్కును అమ్మినట్లయితే ఆ కొన్నతను డబ్బును చెల్లించివున్నట్లయితే దానిని రెగ్యులరైజ్ చేయడం, ఈ సందర్భంలో నేను కొంత ఇన్‌ఫరమేషను సభకు యివ్వవలసిన అవసరం వున్నది. 1964 వ సంవత్సరంలో ఒక కొత్త క్లాజు యీ బిల్లులో—రెవిన్యూ ఆక్టులో తీసుకురాబడింది. ఆసామీ షిక్మీదారు సర్టిఫికేటు సంపాదించుకొని అంటే టెనెంట్ ఎట్ విల్—12 సంవత్సరాలకాలం పాటు అతని స్వాధీనంలో భూమి వుంటూ; హక్కును సంపాదించుకున్నాడో అతనికీ షిక్మీదారీ సర్టిఫికేటు యివ్వవలసింది అనివుంది. షిక్మీదారు సర్టిఫికేటు పొందినవారు పట్టాదారులుగా కావడానికి కూడ ఒక డిక్లరేషను చేయబడింది. తెలంగాణా టెనెన్సీ అండ్ అగ్రికల్చరల్

లాండ్స్ ఆక్టులోని 38—ఈ క్రింద ప్రొటెక్టెడ్ టెనెంట్స్ అందరూ కూడా పట్టాదారులుగా అవుతారన్న షిక్మీదారులుకూడా పట్టాదారులుగా అవుతారని డిక్లరేషను చేయబడింది. దానిక్రింద కొంత ప్రొసీజరు ఏర్పాటు చేయబడింది. దానికి ఆర్. డి. ఓ. దగ్గర దరఖాస్తు పెట్టుకున్నట్లయితే ఆయన ఆ దరఖాస్తు తీసుకొని అతను చెల్లిస్తున్న కౌలు, ఆ భూమియొక్క శిస్తు—యీ రెండింటి భేదానికి 8 రేట్లకు తగకుండా, 10 రేట్లకు మించకుండా ఆ విలువకట్టి దానిని మూడు సంవత్సరాలలో చెల్లించేటట్లుగా ఏర్పాటు చేసి పట్టాదారు చేయవలసిందని, పట్టాదారు సర్టిఫికేటు యివ్వవలసిందనీ ఒక శాసనం చేయబడింది, 64లో. అయితే, ఒక సంవత్సరం కాలమే యివ్వబడింది. 65వ సంవత్సరంలో ఆ ఒక్క సంవత్సరం కాలం సరిపోలేదు కనుక యింకొక మూడు సంవత్సరాలు పెంచవలసిందిగా అప్పుడు వారు నిర్ణయం చేశారు. ఫిబ్రవరి 68 కి ఆ కాలం అయిపోయింది. ఈ కాలంలో 16.308 మందికి షిక్మీదారు సర్టిఫికేట్సు యివ్వబడ్డాయి. అందులో 10.067 మంది పట్టాదారు సర్టిఫికేటు పొందారు. ఇంకా 6,236 మంది ఇంకా పట్టాదారు సర్టిఫికేటు పొందవలసి వున్నది. ఇప్పుడు మొత్తం లెక్క వేస్తే 10 వేలు పోగా డిప్యూటీ కలెక్టరుగారు పరిశీలన చేసి నోటీసులు ఇచ్చినవి 5 వేలున్నాయి. మొత్తం 21 వేలైతే 10 వేల మందికి పట్టాదారుల సర్టిఫికెట్లు దొరికాయి, 5 వేల మందికి దొరుకుతున్నాయి. ఇంకా 6 వేల మందికి దొరకవలసి ఉంది. ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు పెట్టుకోడానికి ఏ షిక్మీదారులైనా సర్టిఫికెటు దొరక్కపోతే ఇంకా మూడు సంవత్సరాలలో దరఖాస్తు పెట్టుకోవచ్చునని అవకాశం ఇవ్వబడింది. పట్టాదారు సర్టిఫికేట్లు దొరికిన తరువాత భూములు అమ్ముకోడం అనేది తెలంగాణా అగ్రికల్చరు లాండ్స్ ఆక్టు సెక్షన్ 47 కు లోబడి చేయవలసి ఉంటుంది. 1964 లో ఈ అమెంటుమెంటు రాకపూర్వమే షిక్మీదారు తన హక్కును ఎవరికయినా అమ్మితే—ఆ విధంగా రెండు మూడు చేతులు దాటాయి కనుక ఈ రకంగా ఎన్నో ట్రాన్సాక్షన్స్ జరిగాయి కనుక వాటిని రిగ్యులరైజ్ చేయాలనే భావంతో వారు ఇప్పుడు దరఖాస్తు పెట్టుకుంటే అవి రిగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. ఒరిజనల్ పట్టాదారుకు రావలసిన మూల్యం అందిందా, లేదా అనేది వెరిఫై చేయడం, సర్టిఫికేటు ఇవ్వడం. ఒక వేళ ఏ పట్టాదారుకైనా మూల్యం అందకపోతే ఒక్క సంవత్సరంలోపల ఆర్. డి. వోకు దరఖాస్తు పెట్టుకోవచ్చును. దానిని ప్రభుత్వం వసూలుచేసి ఇవ్వాలి. అతనివద్ద డబ్బు లేకపోతే ల్యాండ్ రివెన్యూ ఎరియర్స్ క్రింద భూమి అమ్మడమో ఏదైనాచేసి డబ్బు ఇవ్వాలి. పట్టాదారు హక్కు కాపాడడం, షిక్మీదారు హక్కును కాపాడడం. ఇంతకు ముందు జరిగిన ట్రాన్సాక్షన్లు రిగ్యులరైజ్ చేయడం ఈ బిల్లులోని విషయం. రీజినల్ కమిటీవారు సమగ్రంగా పరిశీలనచేసి సబ్ కమిటీ ఏర్పాటుచేసి ఇందులో కొన్ని మార్పులు తీసుకువచ్చారు. అవి చాలా ఉచితమైనవి. ప్రభుత్వం వాటిని ఒప్పుకుంటోంది. ఇప్పుడు ఈ బిల్లు సభవారిముందు ఉన్నది.

Sri G. Siviah :—Sir, what about the prices of the lands.

Sri V. B. Raju :—The compensation is 8 times minimum and 10 times, maximum, The difference between the rent of the land which the asami was paying and the land revenue is taken into consideration Supposing he was paying rent of Rs. 15 and the land revenue is Rs. 2. The difference is Rs. 13 So the R. D. O. is given a direction to fix up the rate at 8 times, minimum or 10 times maximum i.e., 13 × 8 is the minimum and 13 × 10 will be the maximum to be paid to the original pattedar.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968 as reported by the Regional Committee be read a second time."

The motion was adopted.

Clause 2.

Mr. Speaker :—The question is :

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 3.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move that in sub-clause 5 delete the words :

"Require the transferee to deposit in the office of the Deputy Collector an amount equal to the registration fees and the stamp duty that would have been payable had the transfer been effected by a registered document in accordance with the provisions of the Indian Registration Act, 1908. On the deposit of such amount".

Mr. Speaker :—Amendment moved.

శ్రీ వి. బి. రాజు :—హక్కు ఇస్తూంటే రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఎట్లా ?

Sri Vavilala Gopalakrishnayya :—Require the transferee to deposit in the office of the Deputy Collector an amount equal to the registration fees and the stamp duty that would have been payable had the transfer been effected by a registered document in accordance with the provisions of the Indian Registration Act, 1908. On the deposit of such amount." అనే మాట తీసివేయాలి.

Then the clause would be :

"The Deputy Collector shall after satisfying himself that the price payable to the former pattedar referred in sub-section (2) has been paid or has been deposited within such time and in such manner as may be prescribed, the Deputy Collector shall issue a certificate in the prescribed form to the transferee declaring him as pattedar of that land and such certificate shall, notwithstanding anything in the Indian Registration Act, 1908, be conclusive evidence of such transfer."

నా పాయింట్ ఏమిటంటే రిజిస్ట్రేషన్ జరగడంలేదు. జరిగితే రిజిస్ట్రేషన్ ఫీజ్ చెల్లించడం న్యాయం. ట్రాన్సాక్షన్ డిప్యూటీ కలెక్టరు చేస్తాడు. రిజిస్ట్రేషన్ ఫీజ్ చెల్లించాలని ఎట్లా అంటారు? అది ఇల్లీగల్. రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టర్ చేయించి ఇప్పిస్తే చెల్లించడానికి అభ్యంతరం లేదు. ప్రభుత్వానికి డబ్బు రాలేదని రిజిస్ట్రేషన్ ఆక్టును నెట్టి పారవేసి దానికి సంబంధం లేకుండా ఆ ఆక్టు క్రింద రావలసిన డబ్బును ఎందుకు ఇవ్వాలి? తక్కిన వాటికి దీనికి తేడా ఉంది. కాసరపాజీల తగాదా వచ్చినప్పుడు డబ్బు కావాలన్నారంటే అది వేరు. ఇది రిజిస్ట్రేషన్ కాదు. పట్టా ట్రాన్స్‌ఫర్ మాత్రమే. రివిన్యూగా దీనిని మారుస్తున్నారు. రిజిస్ట్రేషన్ కావాలంటే దానికి డబ్బు కట్టాలనండి. ఉదాహరణకు ఆంధ్ర ఏరియాలో జమీందారీ అబాలిషన్ ఆక్టు ఉన్నది. జమీందారు నుంచి రైతుకు పొలం వచ్చినప్పుడు సెటిల్మెంటు ఆఫీసరు ఇంత పొలం అని వ్రాసి ఇస్తే సరిపోయింది. There is no question of Stamp duty at all. రివిన్యూ అడ్జస్టుమెంటు అది. రిజిస్ట్రేషన్ ఫీజ్ క్రింద కట్టడం చాలా ఇంప్రొప్రైటీ అవుతుంది. దీనిని ఫండమెంటలుగా అపోజ్ చేయాలి.

Sri V. B. Raju :— Sir, this is as good as registration. కొనుక్కున్నాడు. డబ్బు యిచ్చాడు. అనుభవిస్తున్నాడు. దీనిని రెగ్యులరైజ్ చేయాలి. లేకపోతే టైటిల్ లేదు. టైటిల్ క్రియేట్ చేయాలి. ఈ శాసనం ద్వారా అతనికి టైటిల్ ఇస్తున్నాము. It is as good as registration. Sir, there is a parallel. There is one famous 50 (B) in Telangana Agricultural Tenancy Land Act. సెక్షన్ 50–బి లో కూడా అప్లై చేసాము. 1961 కు పూర్వం తహసిల్దారు పర్మిషన్ లేకుండా ఉన్న ట్రాన్సాక్షన్లన్నీ కన్సిడరేషను ఇచ్చినామని ప్రూఫ్ ఇచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ ఫీజ్ ఇస్తే వాలిడ్ అన్నాము. దీనివల్ల మరల రిజిష్ట్రారు ఆఫీసుకు వెళ్లే బాధ తప్పుతుంది. ఏదైనా గవర్నమెంటు అకౌంటులోనికి పోయేదే. మరల బాధ పెట్టడం ఎందుకు అని ఉద్దేశం.

ఒక గౌరవసభ్యుడు :—స్టాంపు ఆక్టుకు రిజిస్ట్రేషన్ ఆక్టుకు రిపగ్నెంటు కాదా?

శ్రీ వి. బి. రాజు :—ఏమీ రాదు. లా డిపార్టుమెంటులో విచారించే చేసారు. If it is a legal point, actually it will be debated at a different place. Now, it is only to the advantage of the actual purchaser.

ఒక గౌరవసభ్యుడు :—ఇక్కడ చేయడంవల్ల మరొకచోట నష్టం వస్తుందేమో.

శ్రీ వి. బి. రాజు :—ఏమీ రాదు. అవన్నీ వాలిడ్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దీనికి ఉండే సాన్‌క్టిటీ చెప్పండి. ప్రాపర్టీ రిజిష్టర్ చేయకుండా ఎట్లా వసూలు చేస్తారు ?

Sri V. B. Raju :— Sir, from the angle of law, it is perfectly valid.

Sri Vavilala Gopalakrishnayya :—No, no. It is not the question of law I am asking. It is a question of propriety, I am asking.

Sri V. B. Raju :— There are only two things we are concerned with. One is Law and the other is policy.

Sri Vavilala Gopalakrishnayya :— It is neither.

Sri V.B. Raju :— The policy is that the actual purchaser who innocently purchased with all good faith, he paid the consideration, he is a poor man-whether poor or rich he has done what should be done and he shall not be deprived of the title. Therefore we are making an arrangement to confer the title on him. That is the policy. Law, it is perfectly valid.

Mr. Speaker :— The question is

"In sub-clause 5, delete the words : "require the transferee to deposit in the Office of the Deputy Collector an amount equal to the registration fees and the stamp duty that would have been payable had the transfer been effected by a registered document in accordance with the provisions of the Indian Registration Act, 1908. on the deposit of such amount".

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

That clause 3 do stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

Clause 1, Enacting Formula and Long title is.

Mr. Speaker :— The question.

"That Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill."

The motion was adopted.

Sri V. B. Raju :— I beg to move

that the Andhra Pradesh '(Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968 be read a third time.

Mr. Speaker :— Motion moved.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా. ఈ సవరణ బిల్లును తెలంగాణా రీజియనల్ కమిటీ కూడా చర్చించి అమోదించి ఉపయోగకరంగా ఉన్నదనే విధముగా తీర్మానం చేయడం జరిగింది. ప్రభుత్వమువారు అంగీకరించినారు. ఈ బిల్లులో ముఖ్యమైన అంశము తీసుకున్నటువంటి, అధికారాలను భూములను ఎవరికైతే సంక్రమింపచేయాలనుకున్నారో అందుకు అవసరమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం యొక్క సిబ్బంది సక్రమంగా నిర్వహించాలి. ఆ విధముగా నిర్వహించజాలక పోవడంవల్లనే యిలాంటి చట్టం ఉంది. దానిని ఉపయోగించి సౌకర్యం కలిగించాలని విస్మరించడంవల్లనే తెలంగాణా కమిటీ దీనిని తప్పనిసరిగా ఆచరించాలని చెప్పడం జరిగింది. మూరుమూల ప్రజలకు దీనివల్ల ప్రయోజనాలు సంక్రమింపచేయడానికి కృషి చేయకపోతే

విస్మరిస్తే ఎన్ని చట్టాలు చేసినప్పటికి తిరిగి మూడు సంవత్సరాలు పొడిగించవలసిన పరిస్థితి రావచ్చు. ఈ సందర్భంలో రివిన్యూ మినిష్టరుగారు ఖచ్చితమైన చర్యలు ఆచరణలో పెట్టి వచ్చే కాలపరిమితిలో యీ సమస్య పరిష్కారం మవుతుందని గ్యారంటీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు : — అధ్యక్షా ! అసలు యీ చట్టంలో పెట్టినటువంటి పీరియడు ఒక సంవత్సరం కాని నాలుగు సంవత్సరాలు గాని it is only to create a sense of urgency in the administration. సువో మోటు డిప్యూటీ కలెక్టరు చర్య తీసుకొనడానికి ఆటంకం రాదు. ఇట్ యీజ్ ఎ కంటిన్యువస్ ప్రాసెస్. ఏదయినా 7 సంవత్సరాలయిన తరువాత చేయకూడదని ఎక్కడ ఉంది ? I think the hon. Member would agree with me that there is no obstacle in the way of the R.D.O. to take a case *suo moto* and give a pattedar certificate or to regularise the transaction. I assure the hon. Member and the House that proper precautions will be taken to expedite the matters and see that things are done.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968 be read a third time.

The motion was adopted.

The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1968.

Sri V. B. Raju :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1968 as reported by the Regional Committee be read a second time."

Mr. Speaker :—Motion moved.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా. రీజియనలు కమిటీవారు యీ బిల్లులో యేమీ కూడా మార్పు చేయలేదు. ఏ విధముగా పంపించామో అది సక్రమంగా ఉందని మళ్లా రిపోర్టు ద్వారా పంపించారు. ఇందులో చిన్న విషయం మొట్టమొదట బిల్లు ప్రవేశపెట్టినప్పుడే మనవిచేశాను. Section 43 of the A. P. Tenancy and Agricultural Lands Act enables the protected tenant to mortgage or create a charge on his interest in the land in favour of the Government in consideration of loans advanced to him by the Government. ఇదివరకే 43 సెక్షనులో ప్రభుత్వం దగ్గర దీనిని మార్టుగేజి చేసి అప్పు తీసుకొనడానికి అవకాశం ఉంది. ఇప్పుడు చేయబోయేది లాండు మార్టుగేజి బ్యాంకుగాని కోఆపరేటివు సొసైటీగాని యితర ఏదయినా ఫైనాన్సు యినిస్టిట్యూషను వీటి దగ్గర కూడా కుదువ పెట్టి అప్పు తీసుకొనడానికి ఏర్పాటు చేస్తున్నాము. It is a progressive measure in favour of actually the poor protected tenant and there shall be no objection for this. I request that this Bill may be considered for the econd time.

శ్రీ కె. రామనాధం :—అధ్యక్షా, ఈ బిల్లును గురించి వేరే చెప్పవలసినది ఏమీ లేదు. నిజంగా ప్రభుత్వం యీ అవకాశాన్ని ప్రొటెక్టెడ్ టెనెంట్సుకి కలిగించడం చాలా అభినందించవలసిన విషయం. గవర్నమెంటు పరంగా దొరికే అప్పులే కాకుండా యితర విధముగా అప్పులు దొరకడానికి అవకాశం ప్రొటెక్టెడ్ టెనెంట్సుకి కలుగజేసినందుకు మేము బలపరుస్తున్నాను. ప్రొటెక్టెడ్ టెనెంట్సుయొక్క రిజిస్టరు లోపభూయిష్టంగా ఉంది. అటువంటివి ప్రభుత్వం దృష్టిలో తీసుకుని సవరించి అప్‌టుడేట్ చేసి అటువంటి రక్షిత కౌలుదారులకు యీ అవకాశాన్ని కలుగజేస్తే చాలా బాగుంటుందని భావిస్తున్నాను. దీనిని సపోర్టు చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అసలు అమెండుమెంటు మంచి ఉద్దేశ్యముతోనే తెచ్చారు. ఈ చట్టం ఎంత మంచి ఉద్దేశ్యము కలిగి ఉన్నప్పటికి అమలులో చాలా ఘోరంగా ఉన్నది. ఇదివరకు రక్షిత కౌలుదారులకు భూమిపైన ఉన్నటువంటి యాజమాన్యం దక్కకుండా బేదఖలు చేసి ఎక్కడిదక్కడ అయిన తరువాత లెజిస్లేషను పాసు చేసి మంచిగా చక్కగా పెట్టుకుని సంతోషపడడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఎందుకంటే 38 ।ఇ। ప్రకటించారు. ఆగస్టు 15 నుంచి యింప్లిమెంటు అయినదన్నారు. కాని యిప్పటికీ బేదఖలు చేసి సరెండరు చేయించుకోవడం ఒక వైపున సాగిపోతున్నది. అట్లాగే చట్టం ఉద్దేశ్యము సంతోషించడానికి పనికి రావచ్చును. దానివల్ల ఫలితం దక్కిందా అని చూడడం లేదు. గవర్నమెంటుకి ఒక జబ్బు ఉన్నది. డబ్బు యెంత ఖర్చు పెట్టామనే చూస్తున్నారు, కాని ఎంత ఫలితం సాధించామని చూడడం లేదు. చట్టంద్వారా వచ్చే హక్కు దక్కే పరిస్థితి లేకపోతే ప్రయోజనం లేదు. ఒకవైపు బేదఖలు సాగుతున్నాయి. అటువంటివి లెక్కలు తీయించి రక్షిత కౌలుదారులకు రక్షణ కలుగజేయడం చాలా ముఖ్యం. అది లేకుండా చట్టాలు తేవడంవల్ల ఉపయోగం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ పని చేయాలని కోరుతున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, ఇది చాలా సదుద్దేశ్యముతో తీసుకు రాబడినటువంటి బిల్లు. ముఖ్యంగా రక్షిత కౌలుదారులకు సహకార సంఘాలలోను భూమి తనఖా బ్యాంకులనుండి గాని యితర విధాల తక్కావి లోన్సు తెచ్చుకొనడానికి అవకాశం కల్పిస్తున్నారు. అయితే యిది ఒక తెలంగాణా ప్రాంతానికి మాత్రమే వర్తిస్తుంది. ఆంధ్ర ప్రాంతంలో బంజరు భూములను పేదవారికి పంచాలనే నిర్ణయాన్ని ఆధారం చేసుకుని కొన్ని లక్షల ఎకరాలు బంజరు భూములు పేదవారికి పంపకం చేశారు. ఇందులో కొన్ని బంజరు భూములను ఉచితంగా పంపకం చేశారు. కొన్ని బంజరు భూములను వెలకు ఎకరానికి 250 రూపాయలు 20 సంవత్సరాలలో చెల్లించే పద్ధతి మీద యిచ్చారు. ఐతే యిప్పుడు చిక్కు ఏమిటంటే యీ బంజరు భూములన్నీ బీదవారి చేతులనుంచి క్రమంగా జారిపోతున్నాయి. వాస్తవానికి సంపూర్ణమైన హక్కు లేదు. బి ఫారం లేనందున ప్రభుత్వం ఏలాంటి పరపతి సౌకర్యం కలిగించడం లేదు. బి ఫారంలో లేదు కనుక సహకార సంఘాలు నిరాకరిస్తున్నాయి. ఇరిగేషను డెవలప్మెంటు ఫండ్సునుండి అప్పు తీసుకుందా

మనుకున్నా. భూమి తనఖా బ్యాంకునుండి తీసుకుందామన్నా నిరాకరిస్తున్నారు. తహసీల్దారు కూడా తక్కావీ రుణాలు యివ్వడం లేదు. ఆ విధముగా ప్రభుత్వం నుంచి వచ్చే రుణ సహాయం లేదు. సరియైన పరపతి సహాయం లేకుండా బంజరు భూములను పొందినవారు సేద్యము చేసుకొనడానికి సావకాశం లేదు. సహాయం అందే సమయానికి చేతులు మారిపోయే ప్రమాదం సంభవిస్తున్నది. ఈ విషయం గురించి ప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. లాండుమార్టుగేజ్ బ్యాంకులకు ఇనస్ట్రక్షన్సు యిస్తున్నాం. కోఆపరేటివు సొసైటీస్‌కి ఇనస్ట్రక్షన్సు ఇస్తున్నామని పంపించారు. కాని ఎవరు ఖాతరు చేస్తారు. ఎప్పుడైతే బి ఫారంలో సంపూర్ణమయిన హక్కు లేదో అటువంటి సంపూర్ణమయిన హక్కు కలిగించినంత వరకు వారికి అప్పులు దొరకవు. వారికి లాండు మార్టుగేజి బ్యాంకు నుంచి సావకాశం కల్పించడానికి ఏదయినా మార్గం ఆలోచించ వలసినదని రివిన్యూ మంత్రిగారిని అర్థిస్తున్నాను.

శ్రీ టి. సత్యనారాయణ :—అధ్యక్షా, ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. అయితే రామనాథంగారు చెప్పినట్లు టెనన్సి రిజిష్టరు లోపభూయిష్టంగా వుంది. కొంత మంది టెనన్సి రిజిష్టరులో వుండి కూడా భూమి మీద స్వాధీనం కలిగిలేరు. అలాటివారి స్థితి ఏమిటనేది ప్రశ్న. సామాన్యంగా టెనన్సి యాక్టులో ఏమి వున్నదో తెలియక భూమి నుండి కదిలిస్తేనే అర్థమయ్యే ప్రజలు చాలా మంది వున్నారు. అలాంటి వారికి రక్షణ ఏమిటి అనేది ప్రశ్న. "గాఫిల్‌కు ఖానూన్ కిస్తరఫ్ మదత్ కర్తా?" అటువంటి వారికి ఏ మాత్రం సహాయం చేస్తారనేది నా ప్రశ్న.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఈ బిల్లులో వున్న విషయాన్ని సంపూర్ణంగా ఆమోదిస్తూ యింకా ప్రభుత్వం తీసికోవలసిన చర్యల గురించి గౌరవసభ్యులు చెప్పారు. ప్రొటెక్టెడ్ టెనెంట్స్ లిస్టు విషయంలో up to date అనే ప్రశ్న లేదు. అది అయినది లిస్టు ఎంతో, ఎవరో, ఎవరి పేర వుండాలో అదంతా up to date అనే question లేదు. ఆ list అయినది ప్రొటెక్టెడ్ టెనెంట్స్ ఆంధ్ర ఏరియాలో లేదు.

శ్రీ కె. రామనాథం :—ప్రొటెక్టెడ్ టెనెంట్ అయి వుండి కూడా రిజిష్టరులో రాని కేసులు చాలా వున్నాయి. .

శ్రీ వి. బి. రాజు :—1950 లో శాసనం వస్తే ఇప్పుడు 1968 అంటే ఈ 18 సంవత్సరాల్లో తెలంగాణాలో 3 లక్షల మంది ప్రొటెక్టెడ్ టెనెంట్స్ వున్నారు. వారంతా పట్టేదార్లు అవుతారని చెప్పాము. ఎవార్డ్ ఇచ్చి వారు ఎంత డబ్బు చెల్లించాలి. ఎన్ని Instalments Certificate ఇవ్వటం ఇదంతా జరుగుతున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అంటే లీగల్‌గా ప్రొటెక్టెడ్ టెనెంట్ కాలేదన్నమాట.

శ్రీ వి. బి. రాజు :—Legal గా they are protected tenants. పట్టేదార్స్ నేను చెప్పేది. Protected tenant కు 6 % of the land under his possession. He has a right. 40% is the right of the pattedar. 60% హక్కు భూమి అతను మార్టిగేజ్ చేయగలడు. మొత్తం 100% కాదు. 60% హక్కు ఏది వున్నదో దానిని దృష్టిలో పెట్టుకొని అతని స్వంత భూమి కలుపుకొని ఒక family holding కి మించకుండా అతనికి పట్టా చేయాలని ప్రభుత్వం declaration చేసింది. అది అయినది. అంత భూమికి పట్టేదారు అవుతాడు అతనికి రెండు స్టేటస్‌లు వస్తాయి. As a pattadar he becomes a protected tenant. For the remaining land, he continues to be the protected tenant. భూఖామందు—land lord ఎవరైతేవున్నాడో అతను ఆ భూమిని అమ్మదలచు కొన్నప్పుడు ముందు ఇతనికిఆఫర్ ఇవ్వాలి. అతను రెఫ్యూజ్‌చేస్తే ఇతరులకుఅమ్మాలి. అమ్మగా వచ్చిన మూల్యంలో 60% ఇతనికి వస్తుంది. ఈ బిల్లునోవున్న విషయం ఏమిటంటే ప్రొటెక్టెడ్ టెనెంట్‌కు ఆ భూమిలో ఏమి హక్కువున్నదో ఆ భూమిని ఇదివరకు గవర్నమెంటుకు మార్టిగేజ్‌చేసి డబ్బు తీసికోటానికి అవకాశం వుంది. ఇప్పుడు కోపరేటివ్ లాండ్ మార్టిగేజ్ బ్యాంక్సు, కోపరేటివ్ బ్యాంక్స్, ఇతర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ దగ్గర మార్టిగేజ్ చేసుకొని అప్పు తీసికోవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అతనికివున్న family holding కాకుండా మిగిలిన దానిలో 60% మీద మార్టిగేజ్ చేసుకోవచ్చునా ?

శ్రీ వి. బి. రాజు :—ఏ భూమికి అయితే protected tanant గా వున్నాడో ఆ హక్కులో గవర్నమెంటు దగ్గర మార్టిగేజ్‌కి పెట్టి డబ్బు తీసుకోవచ్చునని వుంది. ఇప్పుడు ఇతర money lending institutions దగ్గరకూడా పెట్టుకొనే అధికారం వుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Private lender కు వీలులేదన్న మాట. Private banks వస్తాయా ?

శ్రీ వి. బి. రాజు :—ప్రైవేటు లెండర్‌కు లేదు. Other institution అని వుంది. Institution means-of course individual may not come under the institution. That is the intention also.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Private banks వస్తాయా ?

శ్రీ వి. బి. రాజు :—Banks will come. I think so, ఇక చర్చలలో వచ్చింది ఎవరినైనా బేదఖలు చేయటానికి వీలులేదు. ఎక్కడైనా చేస్తున్నారంటే అక్రమంగా చేస్తున్నట్లు, దౌర్జన్యంగా చేస్తున్నట్లు. అటువంటి వాటిని రెవెన్యూ డిపార్టుమెంటు దృష్టికి తీసుకురావాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—50 సంవత్సరాలనుండి వున్నవారిని బేదఖలు చేస్తున్నారు.

శ్రీ వి. బి. రాజు :—వారి రక్షణకోసం శాసనం చేస్తున్నాము. దానివల్ల వారు సంపూర్ణంగా లాభం పొందాలి. లాభం పొందలేకపోతున్నారంటే వారు బలహీనులు. చదువురానివారు. M.L.A. లు జాగ్రత్తగా చూచి వారికి వివరంగా చెప్పాలి. తెలంగాణాలో పేదప్రజలకు సంపూర్ణమైన ప్రొటెక్షన్ కల్పించాము. శాసనంద్వారా చేయవలసింది ఏమీలేదు. ఎవరిపేర్లు list లో వున్నాయో వారందరూ పట్టేదార్లు అని declare చేశాము. వారి భూమి లాక్కుంటే అది ఇన్‌వాలిడ్ అవుతుంది. మనం వారికి right కల్పిస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అటువంటి కేసు మీ దృష్టికి తీసుకువచ్చాను. మీరు ఏమి action తీసికొన్నారు ? హక్కుదార్లు అయిపుండి పట్టాలు అయినప్పటికీ లాక్కున్నారు.

శ్రీ వి. బి. రాజు :—మినిష్టరుగా వుండి స్వయంగా విచారణ చేయడం, కలెక్టర్లు, తహసీల్దార్లద్వారా చేయిస్తాడు. మినిష్టరు కరణం పనిచేయడం. ఎంత చేసినా చిన్నలోపాలు వస్తూనే వుంటాయి. సవరించుకొంటూ పోవాలి. 38 'A' క్రింద డిక్లేర్ చేయబడ్డవారు పట్టేదార్లు కావాలనే కార్యక్రమం జరుగుతుంది. Upto date చేసే list ఏమీలేదు. List వుంది. ఎక్కడైనా వేదశలు అయితే అది ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే వారి పొజిషను రిస్టోర్ చేయబడుతుంది. కోటయ్యగారు చెప్పిన బంజరు భూముల విషయానికి దానికి సంబంధంలేదు. అయినా వారు చెప్పిన ఇబ్బందులు పరిశీలిస్తాము.

శ్రీ కె. శాంతయ్య (పాలేర్) :—తెలంగాణాలో బవుల్తా ఇనాం భూములు ఒక్కవిపేరనే వుంటున్నాయి. దానిక్రింద చాలామంది ఇస్తేదార్లు వున్నారు. వారిని కూడా టెనెంట్స్‌గా గుర్తించి ఇనాం పట్టాలకు పట్టేదార్లుగా చేసే అవకాశంవున్నదా ? వీరిని ఇనాందార్లుగా గుర్తించకముందే వీరు తక్కువధరకు విక్రయించుకున్నారు. దానిని ప్రభుత్వం గుర్తించి పట్టా చేసేముందు బల్వత్ ఇనాందారును పట్టేదారుగా చేసే బదులు ఇస్పేదార్లందరకు పట్టాలు చేసే అవకాశం కల్పిస్తారా ?

శ్రీ పి. పిచ్చయ్య :—అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో tenancy భూములు చాల వున్నాయి. పెద్దపెద్ద భూస్వాములు టెనెంట్లకు యిచ్చినటువంటి భూములకు దొంగ్లు వాటికి పోటీ జరిగి, ఆ పట్టాలు అమలు జరుగకుండా వుంటున్నాయి. భూస్వాములకు డబ్బులు కట్టికూడా పట్టాలు అమలుకాకుండా వున్నటువంటివి కూడా వున్నాయి. ఆ విధంగా డబ్బు కట్టినవారికి, టెనెంట్లకు ఆ భూస్వాములతోని ఆమోదం (ఏర్పాటు చేసినట్లయితే) పొందినట్లయితే వాళ్ల పూర్తిగా నూటికి నూరు పాళ్లూ లోన్సు తీసుకొనే ఏర్పాట్లను యిందులో చేర్చడానికి వీలుంటుందా అని నేను అడుగుతున్నాను. అంటే డబ్బు కట్టినాకూడా పట్టాలు జమాబందీలో ఆవి అమలు కాకుండా వున్నటువంటి వాటికి సంబంధించిన టెనెంట్లెవరైతే వున్నారో వారు, ఆ భూస్వాములయొక్క ఆమోదం యిప్పించుకుంటే వాండ్లకు నూటికి నూరుపాళ్ల లోన్సు, యిచ్చేదానికి కూడా అవకాశం వుంటుందా అని అడుగుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, పిచ్చయ్యగారు సెలవిచ్చినదంతా అది Inam Abolition Act క్రింద వుండేటటువంటి బలవత్తాదార్స్. inamdars కు సంబంధించినవన్నీకూడ ఈ Inam Abolition Act క్రింద rules కూడ తయారైనాయి. ఈ విషయం ప్రత్యేకంగా దీనిక్రింద పరీక్ష చేయబడుతుంది. ఇప్పుడికక్కడ భూస్వామీ ఒప్పుకున్నట్లయితే ఈ కౌలుదారులకు నూటికి నూరుపాళ్ళు అప్పు యివ్వబడుతుందని,—భూస్వామి ఒప్పుకుంటే అసలు భూమినే అమ్మినా అమ్మవచ్చుకదా. భూస్వామి ఒప్పుకున్నట్లయితే he can actually alienate the land, he can transfer the land అమ్మడానికి అవకాశం వుంది. అతను కొంటానికికూడా యితనికి eligibility వుంటే రావచ్చు.

శ్రీ పి. పిచ్చయ్య :—అవి అమలు కాలేదు. జమాబందీలో రావడంలేదండి.

శ్రీ వి. బి. రాజు :—అవి administrative matters—దీనికి సంబంధించి నంతవరకు ఎవరికీ ఏమిన్నీ అభ్యంతరం లేదు.

శ్రీ డి. సత్యనారాయణ (చేవెళ్ళ) :—Tenancy Register లో వుండి స్వాధీనంలో లేకుండా ఖాస్రాపాణీ 1954-55 లో అయినది. ఖాస్రాపాణీలు అప్పటి నుంచి యిప్పటివరకూ కూడా వేరే వారి స్వాధీనంలో వున్నాయి. ఖాస్రాపాణీ అప్పటినుండీ ఇంకొక కౌలుదారు చేస్తున్నాడు. మరి అది ఆ పూర్వం సేద్యంచేస్తున్న tenancy హక్కుదారుకు దొరుకుతుందా? లేక ఖాస్రాపాణీ రికార్డులో నున్నవానికి దొరుకుతుందా? భూమిమటుకు ఖాస్రాపాణీలో వున్నవానికే స్వాధీంలో వున్నది.

శ్రీ వి. బి. రాజు :— ఇప్పుడు భూమి స్వాధీనంనుంచి పోయిందీ అంటే అతనికి క్రొత్తగా కౌలు చేసేదానికి హక్కు ఏమి దొరికింది? అతని entry ఏమిటి అసలు. అతని పేరున ఏముంది entry? అతనేమో protected tenant అని అతని పేరు admit అయివుంది. అంతాకూడా అతని possession పోయి యింకొకడు అనుభవిస్తున్నాడు. ఇంకొకడు అనుభవిస్తున్నప్పుడు అతను ఎవరినగ్గర్నుంచి తీసుకున్నాడు? ఎట్లా అతనికి title దొరికింది? He is always liable to be rejected. బేదఖల్ కావలసిన అవసరముంటుంది. క్రొత్తగా వచ్చినవాడుంటాడు ఎట్లా?

శ్రీ పి. మహేంద్రనాథ్ (అచ్చంపేట) :—అధ్యక్షా, ఈ తెలంగాణా టెనెన్సీ యాక్టులోని సెక్షను 103 ఈనాం భూములకు వర్తించునని వుంది. ఇప్పుడు మనం ఈనాములను రద్దుచేసేదానికొరకు Inam Abolition Act ను enforce చేస్తున్నాము. కాని ఆ సెక్షను వున్నందువల్ల ఆ భూములకు చాలా కాలంనుంచీ దున్నే రైతులకు, వారిని tenants గా గుర్తించి వారికి certificate లు యివ్వబడలేదు. ఇప్పుడు వారికి సర్టిఫికేట్లు యిప్పించే అవకాశం ఏదైనా వుందేమో మంత్రిగారు దయచేసి యిప్పించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—ఇది యిప్పుడే మనవి చేశాను. Inam Abolition Act క్రింద rules కూడా issue చేసినాము. దాని క్రింద పట్టాలు దొరుకుతాయికదా.

M. Speaker :—The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1968, as reported by the Regional Committee, be read a second time."

The motion was adopted.

Clauses 2, 1, Enacting Formula & Long Title.

Mr. Speaker :—The question is.

"Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the bill.

The motion was adopted.

Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri V. B. Raju :— Sir, I beg to move:

"That the Andhra Pradesh (Telengana area) Tenency and Agricultural Lands (Amendment) Bill 1968 be read a third time."

Mr. Speaker—Motion moved.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు ; —అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు చాల ఉపయోగపడేటటువంటి సవరణను మనం చేసుకున్నాం. దానిని మనం ఆచరించు కోవలసిన అవసరం వున్నది, అది రక్షిత కౌలుదారుకు Land Mortgage Bank నుంచీ, యితర సంస్థలద్వారా ఋణం సంపాదించుకొనే హక్కును ఈ బిల్లుద్వారా మనం సంక్రమింపచేస్తున్నాము. ఆ హక్కు రక్షిత కౌలుదారుకు వున్నదనే విషయం యింతవరకూ అతనికి తెలియకపోవడంవల్లనూ, అంతేకాక భూస్వాములు తాము స్వయంగా Land Mortgage Bank నుంచి ఋణాలు తీసుకునేటప్పుడు తాము పట్టాదారులేకాబట్టి రక్షిత కౌలుదారు ప్రసక్తి లేకుండానే ఋణాలు భూములపైన తీసుకొనేటటువంటి కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. అంతేకాదు కొన్ని సందర్భాలలో రక్షిత కౌలుదార్లు చెప్తున్నారు. మీ రక్షిత కౌలుదారీకి భంగం లేకుండా కాబట్టి మేము ఋణం తీసుకోవలసిన అవసరం ఉంది కాబట్టి మీకు అభ్యంతరం లేదనిచెప్పి, తహశీల్దారుగారి దృష్టికి అది వచ్చినప్పుడు అది యిబ్బందిగా వచ్చినప్పుడు తహశీల్దారు గారికి ఆ రక్షిత కౌలుదార్లువచ్చి "మాకు అభ్యంతరం లేదు, మాకేమీ అవసరం లేదు అనే విధంగా చేస్తామని అన్నారు. కొన్ని సందర్భాలలో రక్షిత కౌలుదార్ల కబ్జాలో లేని భూములగురించి రక్షిత కౌలుదారు వచ్చి నేను యిక్కడినుంచి elect అయినాను. నాకేమీ సంబంధం లేదు అని అతనిచేత తహశీల్దారుగారి ముందర వ్రాయించి ఈ పద్ధతులలో రక్షిత కౌలుదారులకున్నటువంటి 60 శాతం హక్కునుకూడా కుదించడానికి తొలగించడానికి ఘోరంగా, క్రమంగా అతనికేమీ హక్కు లేకుండా చేయడానికి, అతనికి తెలీకుండానే భూములపైన ఋణాలు తీసుకోడానికి భూస్వాముల కార్యక్రమం జరిగి పోతూవున్నది. ఈ విషయం తెలీదు. అందుకొరకు తహశీల్దారుగారు దీనిని ఆచరించేటప్పుడు ఏ పరిస్థితులలోనుకూడా రక్షిత కౌలుదారు భూమినుంచి తొలగించినట్లు కాని, వెంటనే Land Mortgag Bank కు ఏలాంటి certificate ఆయన ఇవ్వకూడదు. అందుచేత ఆ కౌలుదారు స్వయంగావచ్చి నేను భూమిపైన కబ్జా లేదని, evict అయి

పోయాను అని దాదాపు 38 years గడచిన తరువాత అతను చెప్పినా దానికి సావకాశం కూడా లేదు. కాబట్టి తహశీల్దారుగారు వారు ఆ విధంగా స్వయంగా చెప్పినప్పటికీ కూడా రక్షిత కౌలుదారుకు కబ్జా లేదని వాడు అంగీకరించినాడని, భూస్వామికి మీరు ఋణాలివ్వవచ్చుననే పద్ధతులలో ఎలాంటి Certificate Land Mortgage Banks కు యివ్వకూడదని ఆ విధంగా మీరు ఆదేశించినట్లయితే, ఈ విషయాన్ని ఈ సవరణ బిల్లులోని ఉద్దేశాన్ని ఎక్కువకింంటే యింకా ఎక్కువ ప్రచారంలోపెట్టి రక్షితకౌలుదార్లు దీనివల్ల వచ్చే లాభాన్ని పంచుకొనేవిధంగా ఈ వుద్దేశ్యాన్ని గిర్దావారీలద్వారా పటేల్ పట్వారీలద్వారా యింకా యితర village workers ద్వారాకూడా ప్రచారం చేయించి నట్లయితేనే ఈ సవరణయొక్క ప్రయోజనం ఏమైనా వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, యిప్పుడు రాజేశ్వరరావుగారు తెలవిచ్చినది executive machinery దీనియొక్క spirit ని కాపాడానికి వాళ్లేమి చర్యలు తీసుకోవాలని నేను తప్పకుండా ఈ సందర్భంలో తహశీల్దారులకు ఏమి instructions యివ్వాలని సభ్యులు చెప్పినదానిని దృష్టిలో పెట్టుకొని ఆ executive machinary instructions యిచ్చేదానికి ప్రయత్నం చేస్తాము. ఇకపోతే ఎవరైనా కూడా law తెలుసుకోకుండా any financial institution or any money lender వాడికి ఎంత ఆ హక్కు వుందో హక్కును తెలుసుకోకుండా అప్పు అడిగినప్పుడు ఇచ్చేటట్లయితే they are the losers ultimately కనుక అతని 60 per cent అయితే ఎవరూ తీసివేయడానికి అవకాశం లేదు. తహశీల్దారు వ్రాసినా, ఏమి జరిగినప్పటికీ కూడా కాగితం వ్రాసి యిచ్చినంత మాత్రాన Land Mortgage Bank కు permission యిచ్చినంత మాత్రాన యితని 60 per cent హక్కు పోవడంలేదు. కాని యితని 60 per cent హక్కును assert చేసుకోలేకపోతున్నాడు — బలహీనుడు. బలహీనుడు యితను యిదంతా చేసుకోలేకపోతున్నాడు. ఇది సామాజిక విషయమనుకోండి. సమాజంలో ఈ వేళ బలహీనుడు తెలివితేటలు లేకపోవడం బట్టి కానివ్వండి, సంఘ బలం లేకపోవడంవల్ల కానివ్వండి అతను చేసుకోలేకపోతున్నాడు. కాని ఈ విషయంలో ఈ administrative machinery ఎంతవరకూ అతనిని educate చేయకల్గుతుంది, అనే విషయంలో నాకు యింకా clear idea లేదు. కాని తహశీల్దారులవద్ద మటుకు యిటువంటివేమైనా జరిగినట్లయితే అట్లా జరగకుండా యిందుల్లో తహశీల్దారుయొక్క interference వుండనే ఉండకూడదు. అసలు కౌలుదారు తన హక్కును వదలి పెట్టుకుంటున్నాడా లేదా, అది ఏ రకంగా చేసుకోవాలి ? Legal గా చేసుకోవాలి. కాని ఈ executive machinery అనవసరంగా వెళ్ళి లేక land lord పక్షం తీసుకొని, అతనికి సహాయం చేసి యితనికి నష్టం కల్గించడానికి ఆ ప్రయత్నం ఏమీ జరుగకూడదు.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఇందులో వాళ్ళకు ఎన్నొచ్చేది, ఎంత వచ్చేది మామూలుగా మనకే తెలియడం లేదు. అందువల్ల wide publicity చేసే దానికి ఏదైనా ఒక మార్గం ఆలోచిస్తారా ?

Sri V. B. Raju:—The legislative is beyond our mental capacity on, I agree·

Sri A. Madhava Rao : –It is over powering also.

Sri V. B· Raju :—That's all right.

Sri C. V. K. Rao :—B legislation, we are trying to thwart it.

Sri Ch. Rajeswara Rao :—This legislation is not upto the mark and not upto the necessities also. చాలా బూజుపట్టిన legislation యిచ్చిన్నా.

శ్రీ వి. బి. రాజు :—మాధవరావుగారు "యింకా మీరు ఎక్కడో చాలా ముందు పోతున్నారు. తెలంగాణాలోను—కాని మా ఆంధ్రలో యింకా పుట్టుకోలేదు" అని చెప్పడంకోసం ఆ విధంగా అన్నారు.

Mr· Speaker :—The question is :

"That the Andhra Pradesh (Telengana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1968, by be read a third time.

The motion was adopted·

## THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL. 1968.

*The Minister for Co-operation (Sri K. Vijayabhaskara Reddy* :– Sir, I beg to move :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1968, as reported by the Regional Committee, be read a second time."

Mr Speaker :—Motion moved.

శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి :— అధ్యక్షా : నేను యింతకుముందే చెప్పానండి. ఇది చాలా చిన్న amendment. మన రాష్ట్రంలో administration లో కొన్ని మార్పులు తెచ్చాము. Regional Joint Registrars, వారంతా వుండేవారు యింతకుముందు. ఇప్పుడు ఆ posts abolish అయ్యాయి. చాలా కొద్ది మంది Joint Registrars వున్నారు యిప్పుడు. కాబట్టి మీరు జరుపవలసిన ఎన్నికల నన్నిటినీ మీరు జరుపలేరు. అందువల్ల రిజిస్ట్రారుగారు కలెక్టరుకో, యితరులకో ఆ powers delegate చేసి, Deputy Registrar కంటె తక్కువ కాని. ఉద్యోగికి delegat చేసి వారు election conduct చేసే విధానంగా మన రాష్ట్రంలో వుండే సహకార సంస్థలకు వుండే elections జరపడానికి వీలు లేదు. అందువల్ల ఈ amendment తేవడం జరిగింది. దీనిని Regional Committee వారు కూడా ఆమోదించారు. కాబట్టి మరొకసారి మీరు కూడా ఆమోదించాలని కోరుతున్నాను.

Sri C.V.K. Rao :—Sir, this is a piece of amending legislation seeking to substitute the words "the Joint Registrar of Co-operative Societies, the District Collector and the special Cadre Deputy Regis-

trar working as Personal Assistant to the Collector" for the words "and the Joint Registrar of Co-operative Societies in Section 76 of the principal Act. I am not able to understand why such legislation comes in here. After all, Sir, these are minor acts of administrative adjustment and why should the Ministers waste so much time of the House for such things. Perhaps they want to prove to the House that they are doing their job well. Now, the Co-operative Act is being amended. I would like to ask, why is it we could not bring to the House such measures as would make the Co-operative institutions function better. The Government really do not want to do it ; they want to put such things in cold storage and they want to bring before the House minor things. This is not the way how a democracy can function.

Now, you know, recently the District Development Boards have been created. What is the purpose of this? It is a machinery wherein under the realm of the District Collector, the whole thing comes in. In the present context, similarly, I am not able to understand what a district Collector has got to do here and also the special Cadre Deputy Registrar working as Personal Assistant to the Collector. This is a matter which I am not able to understand as representative of the people. People have taken word from us to look to the better government. Why such *** pieces of legislation ?

An hon. Member :—That word should not be used.

Sri C.V.K. Rao :—I am withdrawing the expression ***. I can understand proper legislation seeking to amend the Co-operative Act on right lines, since we know that the entire Co-operative Societies are not functioning all right. I hope the hon. Minister who is a young and energetic man will pay more attention to that aspect of the matter. There cannot be controversy about this thing, but the only thing is this way, lot of time is being wasted by some kind of additions. Thank you, Sir.

( Mr. Deputy Speaker in the Chair )

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—అధ్యక్షా, ఇన్ని అమెండ్‌మెంట్స్ తీసుకొని వస్తున్నారు. 1964 లో మొట్టమొదట ఆక్టు చేశారు. మళ్లీ తరువాత 66 లో అమెండ్‌మెంటు చేశారు. మళ్లీ 67 లో మరొక అమెండ్‌మెంటు తీసుకొని వచ్చారు. దీన్నిబట్టి, మనము ఒక ఆక్టు తయారు చేసేటప్పుడు దూర దృష్టి లేకుండా చేస్తున్నామని అర్థం అవుతుంది. అయితే చేసిన అమెండ్‌మెంట్సు చూస్తే, చాలా బాధాకరంగా ఉంది. కారణం ఏమిటంటే కో-ఆపరేటివ్ సంస్థలు చిన్న సామంత రాజులు లాగా మన రాష్ట్రంలో ప్రణమిల్లుతున్నాయి. ఎవరైతే ప్రభుత్వము తాలూకు

*** Withdrawn as ordered by the Chair.

మద్దతు సంపాదించుకొని ప్రభుత్వములో పలుకుబడి సంపాదించుకొని జిల్లాలలో వ్యవహారాలు చేస్తున్నారో వారు అక్కడ ఉద్యోగస్తులను భయపెట్టి, వాళ్లను అదిరించి వాళ్లకు కావలసిన తతంగం చేస్తున్నారు అనే విషయము ఈనాడు మనకు స్పష్టంగా కనబడుతున్నది. కారణం ఏమిటంటే చిన్న చిన్న ఉద్యోగులను బెదిరించడం వాళ్ల ద్వారా పనులు చేసుకొని పోవడం జరుగుతున్నది. కో-ఆపరేటివ్ సంస్థలలో ఎవరైన న్యాయంగా, ధర్మంగా ఎన్నికలలో గెలిచిన ప్పటికి కూడా ఆ అధికారం అతనికి రాకుండా కుయుక్తులు, కుతంత్రాలు పన్ని, ఇతరమైన పన్ను అధికార బలాన్ని వారు చేదోడు వాదోడుగా చేసుకొని స్వేచ్ఛగా విహరిస్తున్నారు. ఈ దృష్ట్యా ఈ విషయంలో ఒకటి రెండు దృష్టికి తీసుకొని వస్తున్నాను. విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం తాలూకాలో గల సంవత్సరం ఒక సహకార సంస్థ ఎన్నిక జరిగింది, చాలా హోరాహోరిగా జరిగింది. రెండు పోలీసు స్టేషన్స్ నుంచి ఇద్దరు సబ్-ఇన్స్‌పెక్టర్స్, 15 మంది కాన్స్‌టేబిల్స్ వచ్చి ఎన్నిక సక్రమంగా సవ్యంగా, ఏ అల్లకల్లోలం లేకుండా జరిపిస్తే, అక్కడ ఉన్నటువంటి ఒక పంచాయితీ ఎగిక్యూటివ్ ఆఫీసరుగా వచ్చి దానిని కండకు చేశాడు. ఎలెకన్ అయిపోయిన తరువాత ఆ పాత ప్రెసిడెంటు దగ్గరనుంచి ఎలెక్షన్ మెటీరియల్ అంతా తాను హ్యాండ్ ఓవర్ చేసి ఓటదు పొందడు. ఈ రకంగా చేసిన తరువాత ఇయనకి వచ్చి అక్కడ ఉండేటటు వంటి రాజకీయ వాత్తదికి లొంగిపోయి వారి అదిరింపులకు, బెదిరింపులకు జడిసిపోయి సత్యంగా, న్యాయంగా ఎన్నికైనటువంటి వారికి ఈనాటివరకు అధికారము లేకుండా చేస్తున్నటువంటిది జరుగుతున్నది. ఇది చాలా అక్రమంగా జరుగుతున్నది. చిన్న చిన్న ఉద్యోగస్తులను బెదిరిస్తున్నారు. వీళ్ళను ట్రాన్స్‌ఫర్ చేస్తామంటున్నారు; సస్పెండ్ చేస్తామంటున్నారు. ఈ రకంగా జిల్లాలో ఉన్న సహకార సంస్థలలో ఉన్నటువంటి అధికారాన్ని గుంజుకొని వాళ్లు స్వేచ్ఛా విహారం చేస్తున్నారు. తరువాత నేను ఈ సందర్భంలోనే లీగల్ పాయింటు ఒకటిలేవదీశాను. ఆ విషయము కూడా దృష్టిలో ఉంచుకోవలసిందని మనవిచేస్తున్నాను. అదేమిటంటే వాళ్లు మెజారిటీలో ఎన్నికైతే, ఈ మెజారిటీకీ, ఈ ఎలెక్షన్‌కు కోరం ఉండాలనే ఒక ప్రశ్న లేవదీశారు. దానిమీద రిజిస్ట్రార్ క్లారిఫై చేశారు కోరం ఉండవలసిన అవసరం లేదని. రిజిస్ట్రార్‌నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత కూడా నెలల తరబడి అని జిల్లా స్పెషల్ క్యాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫీసులో పడింది. దానిని గురించి అడిగితే, అసలు మమ్మలను అడగకూడదు, దీంట్లో టిప్-ర్యాంకెడ్ పొలిటీషియన్స్ ఇంటరెస్టు అయి ఉన్నారు. మా బ్రతుకు మేము కాపాడుకోవాలి అని చెప్పినారంటే, ఈ టిప్-ర్యాంకెడ్ పొలిటీషియన్స్ బుర్రలో తీసుకొంటేనే గాని న్యాయంగా, ధర్మ సమ్మతంగా జరిగిన ఎలెక్షన్‌ను సక్రమంగా జరుగనివ్వరా ? వాళ్లకు అధికారము ఇవ్వరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. మన కో-ఆపరేటివ్ సంస్థలలో జరుగుతున్నటువంటి న్యాయం ఇదేనా ? దానిమీద వారు అక్కడనుంచి లీగల్ డిపార్టుమెంటుకు ఎన్‌క్వయిరీకి పంపించారు. అది ఇప్పటికి పెండింగులో ఉన్నది, ఇంకా డిసిషన్ తీసుకోలేదు. తరువాత కోరు, ఈ వ్యవహారం ఈ రకంగా తతంగం అయిపోతున్నది అంటే ఈ పరిస్థితులలోనే ఆ స్థాయిని దించేసి డిప్యూటీ రిజిస్ట్రార్ లెవెల్‌కు మళ్ళీ తీసుకొని వస్తే, అక్కడ ఎలెక్షన్స్ సక్రమంగా జరుగుతాయా, దేనికి ఎలెక్షన్స్ జరిపించడం ?

నిర్ణయం చేశారు. 30 వ తేదీవరకు బోర్డుయొక్క [illegible] ఉంది. [illegible] ఎక్స్టెండ్ చేయవలసింది అని రిజిస్ట్రార్ [illegible] చేశారు. [illegible] చేయలేదు. సమాధానం లేదు. ఇక్కడ ఇంకొక [illegible] ఉంది. [illegible] పర్సన్ ఇన్‌ఛార్జిని ఎపాయింట్ చేయటానికి నిర్ణయం తీసుకొన్నారు. [illegible] ఏమి అధికారము ఉన్నదని అడుగుతున్నాను [illegible] అవకాశము లేదో, ఎప్పుడయితే బోర్డుయొక్క [illegible] చేయటానికి అవకాశం లేదో అప్పుడు మాత్రమే పర్సన్ ఇన్‌ఛార్జిని ఎపాయింటు [illegible] అధికారం ఉంది. కాని [illegible] అధికారాన్ని [illegible] కొని — పర్సన్ ఇన్‌ఛార్జిని వేయటానికి ప్రయత్నం [illegible] ఎందుకు ఆపారు? [illegible] జరిపించటానికి [illegible]

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: — [illegible]

శ్రీ ప్రగడ కోటయ్య: — అధ్యక్షా, ఇది కోఆపరేటివ్ [illegible] ఇస్తున్నారు. ఆ అధికారం గురించి చెప్తున్నాను. [illegible] వలసినదల్లా కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్. [illegible] వారు నిర్వహించే అధికారాలన్నీ ఇవి. [illegible] మనుష్యులు రారు అని అనుకొంటారో ఆ [illegible] చేయటము, పైగా బోర్డుయొక్క లైఫ్ ఎక్స్టెండ్ చేయకుండా పోవటం. [illegible] — పర్సన్ ఇన్‌ఛార్జిని ఎపాయింటు చేయటం, శాశ్వతంగా [illegible] చేయటం, యీ విధానం సాగిపోతున్నది [illegible] అధికారాన్ని సక్రమంగా వినియోగించకుండా [illegible] సంఘాల పతనముకోసంగాను యీనాడు [illegible] సాగిపోతున్నది. అధికారం యావత్తు సమస్త బాధ్యతలు స్వీకరించవలసినటువంటి మంత్రిగారి స్వాధీనంలో, కోఆపరేటివ్ రిజిస్ట్రార్‌గారి స్వాధీనంలో ఉంటె, [illegible] చిన్నవారికి న్యాయం జరుగుతుంది అంతేగాని, చాలా తక్కువగా పొలిటికల్ [illegible] లోబడి పోయేటటువంటి యీ చిన్న చిన్న డిప్యూటీ రిజిస్ట్రార్లకు [illegible] అధికారాలు యిస్తే యీ సంఘాలయొక్క కార్యక్రమాలు కుంటుపడుతున్న [illegible] జరిగిపోతున్నాయి. ఈ విధంగా జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి మంత్రిగారు శ్రద్ధ వహించాలి. ఇక్కడంతా పరిశుభ్రంగా ఉంది; ఎక్కడా లోపాలు జరగటంలేదు; ఎక్కడా ఇంటర్‌ఫియరెన్స్ లేదని అనుకొంటే అది కేవలం పొరపాటు. [illegible] చూపించి కావలసినటువంటి ఇంటర్‌ఫియరెన్సు పొలిటికల్‌గా సాగించి [illegible] పతనమయ్యే కార్యక్రమాలన్నీ అమలుజరుపుతున్నారు. కాబట్టి దయచేసి యీ అధికారాలు కలెక్టర్ కేడర్‌కైనా ఇవ్వాలిగాని ఆర్డినరీ డిప్యూటీ రిజిస్ట్రారుకు, పి. ఎ. టు ది కలెక్టరుకు ఇవ్వటం చాలా అనుచితము. దానివల్ల చాలా నష్టాలు జరుగుతున్నాయి; మూవ్‌మెంటుకు చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతున్నదని నేను మంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సత్యనారాయణ :—అధ్యక్షా, మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి సహకార సంస్థలు ఒక రకంగా భూస్వాముల చెప్పుచేతల్లో పెత్తందార్ల యొక్క జేబుసంస్థలుగా ఉన్న విషయం మనకు తెలుసు. ఆ సంస్థలపై ముందు ఎవరు అధిపత్యం చేయదలారో, శాశ్వతంగా వారి చేతిలోనే ఉంచుకొనుటకే ఇంతకాలం యీ చట్టం ఉపయోగపడుతూ వస్తున్నది ఇప్పుడు యీ సవరణ బిల్లు తీసుకువచ్చి జాయింట్ రిజిస్ట్రార్‌నుండి డిప్యూటీ రిజిస్ట్రార్‌కు యీ అధికారం ఇవ్వటానికి ఉద్దేశించారు. స్థానికంగా ఉన్నటువంటి డిప్యూటి రిజిస్ట్రార్స్—సహజంగా గ్రామంలో ఉన్న పెత్తందార్లకు అధికార పార్టీయొక్క ప్రాబల్యానికి లోబడి ఎన్నికను తారుమారు చేసిన సంఘటనలు గతంలో మనకు అనేకము తెలుసు, దీని అనుభవం దృష్టిలో పెట్టుకొని సక్రమంగా అమలుజరపటానికి బిల్లు తీసుకురావటానికి బదులు, ఉన్న సొసైటీలను డెమాక్రటిక్‌గా చేయటానికి బదులు యీ సంస్థలను పెత్తందార్లయొక్క జేబుసంస్థలుగా శాశ్వతంగా అట్టేపెట్టటం కోసం ఇది తీసుకువచ్చిన బిల్లుతప్ప ఇంకొకటి కాదు. ఈ అధికారాన్ని జాయింటు రిజిస్ట్రారునుండి డిప్యూటి రిజిస్ట్రారుకు కాకుండా కనీసం కలెక్టరుకు కలెక్టర్ రేంక్‌తో సమానమైన గెజిటెడ్ ఆఫీసరు చేతిలో పెడితే మరికొంత డెమాక్రటిక్‌గా ఉండటానికి అవకాశం ఉంటుంది. అనేకచోట్ల డిప్యూటీ రిజిస్ట్రార్స్ స్థానిక పెత్తందార్లకు లొంగుతున్న విషయం మనకు తెలుసు. ఈ సందర్భంలో యీ బిల్లు తీసుకురావలసిన అవసరంగాని, ఉపయోగంగాని ఏమీ కనపడదు. ఈ బిల్లును తీసుకువచ్చినప్పుడు—ఇందులో, కలెక్టరు చేతిలో ఈ సహకారసంస్థలయొక్క ఎన్నికల పర్యవేక్షణ పెడితే బాగుంటుంది. ఆ రూపంలో ఈ బిల్లును తీసుకురావాలి. లేకపోతే యీ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ బిల్లు చాలా చిన్నదిగా అగుపడ్డా ఇందులో మన ప్రభుత్వంయొక్క మనస్తత్వం అగుపడుతున్నది. వారికి ఒక ఆలోచన అన్నదిలేదు. ఒక రోజున జాయింట్ రిజిస్ట్రార్—ఒకరోజు కలెక్టర్ క్రింద రిజిస్ట్రార్—ఒకరోజు మొత్తం అంతా కలిపి హైదరాబాదులో పెట్టటం—ఒకసారి రీజినల్, ఒకసారి మరొకటి అని పెడతారు. ఇంతవరకు ఒక సిద్ధాంతం అన్నది తేలలేదు. ఏ మినిష్టరువస్తే—ఆ పద్ధతి మారుతుంది. ఇపుడు కొత్త పద్ధతి వచ్చింది. ఇదివరకు రిజిస్ట్రారు ఇక్కడ ఉండి, ఇక్కడనుండి నడుపుతూ ఉండేవారు, డిపార్టుమెంటల్‌గా వేరే ఉండేది. అది అయిన తర్వాత అన్నిచోట్ల జాయింటు రిజిస్ట్రార్లను పెట్టమన్నారు. మళ్ళీ అది పోయింది. ఇపుడు డిస్ట్రిక్టు డెవలప్‌మెంటు బోర్డు వచ్చిందికనుక కలెక్టరును సర్వాధికారి చేస్తున్నారు. ఆయన హిరణ్యాక్షుడో, రావణాసురుడో తెలియటంలేదు. ఆయనకు ఎన్నో తలకాయలు ఉన్నవి. పంచాయితీ తలకాయ, ఎగ్రికల్చరు తలకాయ. కోపరేటివ్ తలకాయ, ఇండస్ట్రీస్ తలకాయ ఉన్నవి. ఆ తలకాయలన్నీ ఆయనకు తీసుకువచ్చి—వాటిపై అధికారం ఆయనకు ఉంచామన్నారు. అవన్నీ ఆయన చేతిక్రింద నలిగిపోవటమా, లేక పైకి రావటమా—తెలియదు. ఇవాళ ఒక్క కలెక్టరును పట్టుకొంటే మొత్తం అంతా నడుస్తుంది. కలెక్టరు ఎపుడూ రూలింగ్ క్లాస్‌కు అనుకూలంగా ఉంటారు. రూలింగ్ క్లాస్‌కు అనుకూలంగా ఉండే పద్ధతితో మళ్ళీ ఎడ్మినిస్ట్రేషన్ తీసుకువచ్చారు.

ఇదే శాశ్వతమనే నమ్మకంలేదు. డెవలప్‌మెంటు బోర్డు వచ్చిన తర్వాత కలెక్టరుకు ఇచ్చిన కాన్సెంట్రేటెడ్ పవర్స్ అన్నీ పి. ఎ. క్రింద ఉన్నవారికి ఇచ్చారు. ఇప్పుడు కలెక్టరు కోపరేటరా? డిప్యూటీ రిజిస్ట్రారు కో-ఆపరేటరా? లేక కోఆపరేటివ్ డిపార్టుమెంటా? ఎవరు అవుతారో తెలియటంలేదు. ఈ విధంగా అయోమయ పరిస్థితిలో పెడితే రోజుకు ఒక పద్ధతి పెడితే అర్థం కాకుండా ఉంది. ఒక యాక్టుకు ఒక శాంక్టిటీ ఉండాలి. గవర్నమెంటు ఎడ్మినిస్ట్రేషన్ డెవలప్‌మెంటు బ్రాంచెస్ డిపార్టుమెంట్సు ఈ పద్ధతిలో ఉంటాయి - అనేది క్లియర్‌కట్‌గా ఉండాలి. అది ఎప్పుడూ clear cut గా లేదు. Development గురించి ఆలోచించేటప్పుడు ఎప్పుడూకూడ ఏమార్పువస్తే ఆ మార్పును ఆలోచిస్తున్నాము అంటారా? అది మార్పుకాదు, ఇవ్వాళ Co-operative Department ఎవరికో అర్థం కావడం లేదు. మా జిల్లాలో ముగ్గురు డిప్యూటి రిజిష్ట్రార్స్ ఉన్నారు. వారిపైన యింకో special grade Registrar. ఆ special grade ఏమిటో తెలియలేదు. Special grade ఒక ఉద్యోగమా? ఎవరికైనా మనిషికి special grade వస్తుంది గాని ఉద్యోగానికి special grade వస్తుందా? ఇది ఆశ్చర్యం వేస్తున్నది. Special grade Deputy Registrar. Joint Registror అనరాదా? అంటే ఏమి చిక్కు వస్తుందోనని భయం అందువల్ల అతనికి ఏమి పేరు పెట్టరు. పేరు పెట్టకుండా దూరంగా ఉంచరు. అధికారం యివ్వరు అధికారం యిస్తామని చెప్పతారు. మళ్ళీ కలెక్టరు క్రింద subordinate కనుక independent కాదు dependent కాదు. మీరందురు చదివే ఉంటారు. గిరీశంగారు దేముడిని ప్రశ్న అడిగాడుట నీవునన్ను independent గా పుట్టించావా, dependent గా పుట్టించావా అని. Dependent గా పుట్టిస్తే వీడు యింక మాట్లాడేందుకు ఎట్లా? Independent గా పుట్టిస్తే యింక నీకు అధికారం లేదు అనే పద్ధతిలో రిజిష్ట్రార్సు వస్తున్నారు. ఈ తీర్మానాలు అసలు ఎందుకు తీసుకువస్తున్నారు. ఇప్పుడు ఉన్న యిబ్బందులను సర్దుకోడానికి తీసుకు వచ్చారు అనుకుంటే యిది యిట్లాగే ఉంటుందని మీకు నమ్మకం ఉన్నదా? మళ్ళీ వారం రోజులలో తీసుకరారని మాకు నమ్మకం ఏమిటి? మళ్ళీ ఏదో అనుమానం వస్తుంది. ఇప్పుడు మనం objective administration కాకుండా subjective administration నడుపుతున్నాము అదీ వచ్చిన పెద్ద ప్రమాదం. Objective subjective అయితే పరవాలేదు. Subjective objective మనకు వస్తున్నది. మనిషిని పెట్టుకొని వాడు ఏమి చేస్తాడు అని ఆలోచిస్తున్నాము తప్పితే ఏమి చేయాలి అనే దానిని గురించి మనం ఆలోచించడం లేదు అందువల్ల subjective objective గాని, objective subjective administration కాదు అని clear గా చెప్పాలి. ఈ పరిస్థితినుంచి మనం బైట పడే విధం ఏమైనా ఉన్నదా? ఇప్పుడు ఎందుకు తీసుకు వచ్చారో మాకు బోధపడడం లేదు. మాకు తాత్కాలికంగా అవసరం వచ్చినది తీసుకుంటాము అంటే-we can not help it. వాళ్ళకు majority ఉన్నది. ఏమి చేసినా ఒప్పుకుంటాము. 1967 సంవత్సరం ఫిబ్రవరి 26వ తారీఖున ఆంధ్రదేశపు 5 సంవత్సరాల భవిష్యత్ ఒక్కసారి తేలిపోయింది. తక్కిన రాష్ట్రాలకు తేలలేదు. జడ్జి అయింది ఇందాక కోటయ్యగారు చెప్పారు. కోటయ్యగారు చెప్పినవి చాల

యథార్థమైన విషయాలు. ఆయన ఒక్క ఊరే ఉదహరణ చెప్పారు. కాని యివ్వాళ administration-అన్ని చోట్ల election జరుపుతాము అంటారు. రిజిష్ట్రారు వస్తాడు. ఇట్లా చూస్తాడు. అక్కడ కూర్చుంటాడు. అయ్యో ఇవ్వాళ జరగను అంటాడు ఏమండి, applications తీసుకున్నారా అంటాడు. తీసుకున్నాము అంటాడు. ఏమైనాయి అంటే అయిపోయినవి అంటాడు. With draw చేసే time ఉన్నదా అంటాడు, అయిపోయింది. నా గడియారం ఆగిపోయింది అంటారు. ఈ Co-operative Administration లో నాకు France administration అవుపడు తున్నది. French దేశంలో ఒక బిల్లు రావలసి వచ్చినది. అది 12 గంటలకు అయిపోతే second day కి వస్తుంది. ఆ రోజునుంచి అమలులోకి వస్తుంది. అప్పుడు వారు గడియారం ఆపివేశారు. 8 గంటలకు గడియారం ఆపివేసి discussion చేయమన్నారు. Discussion చేసి చేసి మరు రోజు తెల్లవారు ఝామున 4 గంటలకు తీర్మానం pass అయింది. తీర్మానం pass అయిన తరువాత పాత తారీఖు ప్రకారంగా తీర్మానం pass అయిందని చెప్పిన తరువాత అప్పుడు గడియారం 12 గంటలు మొదలు పెట్టింది. అదే పద్ధతి Co-operative department లో జరుగుతున్నది. 5 గంటలకు వచ్చి 8 గంటలవరకు కూర్చుని నా గడియారంలో అయిదే అయింది అంటాడు. ఈ ప్రపంచం ఎక్కడ ఉన్నదో తెలియదు. ఇవి కో-ఆపరేటివ్ గడియారాలు కాబోలు. మాకు తెలియడం లేదు. Economic democracy కి సోషలిజానికి దారి అని చెప్పాము గాని సోషలిజానికి కాదు. Dictatorship కు, గుండాగిరికి, పెత్తనదారీకి ఈ institutions అన్నీ cobwebs క్రింద తయారు అవుతున్నాయి. దానికి తోడుగా District Development Board కూడ help చేస్తున్నది. ముగురి పేరున democracy నడుస్తున్నది. ఇది మార్చుకుంటాము లేకపోతే యిబ్బంది వస్తుంది అంటే దానికి అభ్యంతరం కాదు. Basical point ఏమిటి ? అసలు movement ఏ వైపునుంచి నడుపుతాము, ఏ వైపు నడవాలని మనం ఆలోచిస్తున్నాము ? దానికి కావలసిన measures ఏవో తీసుకురావ దానికి Co-operative Act చాల లోప భూయిష్టంగా ఉన్నది. Administrators అనుకుంటున్నారు. Democratic గా పని చేసే వాళ్ళు అనుకుంటున్నారు. Auditors అనుకుంటున్నారు. General గా చూసిన వాళ్ళు అనుకుంటున్నారు. కనుక అవన్నీ తీసుకు వచ్చినట్లయితే చాల బాగా ఉండేది. తాత్కాలికంగా అప్పటి కప్పుడు ఏదో జబ్బు వస్తే యాస్ప్రిన్ యిచ్చినట్లుగా యిట్లాంటివన్నీ తీసుకువస్తే జబ్బు నయం కాదు సరి గదా, యాస్ప్రిన్ ఎక్కువ తీసుకుంటే గుండెపోటు వచ్చి అసలు పోవడానికి వచ్చే పరిస్థితి ఎట్లాంటిదో, అట్లాంటి పరిస్థితిలో యివి ఉంటున్నాయి. ఈ బిల్లు ఒక చిన్న point కోసం తీసుకు వచ్చారు. అలా తేవద్దని మనవి చేస్తున్నాను. ఒక్కొక్క చిన్న Point కు బిల్లు తీసుకువస్తే యింకెక్కడి legislation. మేము యిందాక ఒక Act చూశాము. ఆ Act లో యివ్వాళ తీసుకువచ్చిన బిల్లుకు సంబంధించిన సెక్షన్ లేనే లేదు. అందువల్ల ఏమి జరిగిపో

తున్నదో మాకు తెలియడం లేదు. Original Act చెప్పుతున్నా ఇదివరకో వారికము. తరువాత ఎప్పుడో piecemeal గా section చెప్తాము. అది ఎలా కొంచె ఆలోచించరో తెలియదు. ఇవన్నీ కలిసి Consolidated Acts ఉన్నాయా లేదు. అందువల్ల ఏమి జరిగిందో కూడా తెలియనటువంటి అయోమయ స్థితి ఏర్పడుతున్నది. ఇలా Piecemeal గా తీసుకువచ్చి అసలు Legislation యొక్క విలువను. భగ్నం చేస్తున్నాము. దానియొక్క sanctity పోతున్నది. దానియొక్క Propriety పోతున్నది. దానియొక్క ఉపయోగం పోతున్నది. అందువల్ల యిట్లాంటివి తీసుకురాకుండా comprehensive గా, ఉన్న లోపాలన్నిటి దృష్ట్యా ఒక Act తీసుకురండి చాల సంతోషం అవుతుంది. అయితే ఇప్పుడు ప్రమాదం వస్తుంది ఏమి చేస్తాము అంటే——మీరు ప్రమాదంలో ఉన్నారు. మేము ప్రమాదంలో ఉన్నాము. దేశమే ప్రమాదంలో ఉంది. అట్లాగే కొట్టుకుపోతాయి. సరిచాలేదు. నమస్కారం.

శ్రీ కె. మునుస్వామి :——అధ్యక్షా, Co-operative Societies లో జరుగుతున్న విషయాలన్నిటినీ యిప్పుడు సభ్యులు చెప్పారు. Co-operation అనేది ఎందుకు ఏర్పడింది అంటే——సహజంగా ఒక్కొక్కరే ఏ రాజ్యక్రమాన్ని నిర్వర్తించ దానికి వీలు లేనప్పుడు Co-operative Societies ద్వారా కొంత జీవన భృతిని కల్పించుకోవడం, కొన్ని industries ఏర్పాటు చేసుకోవడం కోసం, agriculture labours association అని ఈ విధంగా కొంతవరకు జీవన భృతిని ఏర్పాటు చేసుకోవడం కోసం, పేద వర్గానికి అండదండలుగా ఉండాలనే aim తోనే ఈ పరపతి సంఘాలు ఏర్పడ్డాయి కాని పేదవారికి ఈ సంఘాలకు చేయవలసినవి కొన్ని యోజనాల దూరం అయిపోతున్నది. Co-operative Societies పేదవారికి ఏ రంగంలో ఎట్లా సహకరిస్తుందని అంటే ఒక్క ఉదహరణ చెప్పుతున్నాను. 1955 సంవత్సరంలో field labour. co-operative societies open చేయబడినవి. 60, 70 ఎకరాలకు పైబడి 100, 200 ఎకరాలు ఉన్నప్పటికి కూడ అక్కడ ఉన్నటువంటి చిన్న చిన్న officials లోబడిపోయారు. రిజిష్టర్ అయినటువంటి వాటికి భూములే లేకుండా ఉన్నవి. ఇలాంటి పరిస్థితిలో డిప్యూటి రిజిష్ట్రారుకు, యిటువంటి వారికి అందుబాటులో ఉంటే అసలు సమస్యలు ఉండవు. ఈనాడు ఏదో కాస్తో కూస్తో స్థానికంగా ఉండే సామర్థ్యం అందుబాటు లేనటువంటి, అరవరానటువంటి విచక్షణా శక్తిని ఉపయోగించడంలో గలిగినటువంటి జాయింట్ రిజిష్ట్రార్స్, ఉత్కృష్టమైన స్థాయిలో ఉన్నటువంటి officials దృష్టిలో పెట్టినట్లయితే కొంత న్యాయం జరుగుతుంది. అందువల్ల నేను ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ. ఎ. మాధవరావు :——అధ్యక్షా, ఈ బిల్లు వచ్చినప్పుడు సహకారంలో వికారం ఏర్పడ్డది. మామూలుగా ప్రభుత్వం Co-operative Societies మీద, మిగతా public సంస్థలు, ఏవైతే elected bodies ఉంటాయో వాటిమీద ఆధారపడి ఉన్నది. ఎందువల్లనంటే——అందులో financial coherence వల్ల యితర త్ర పలుకుబడివల్ల సమాజంలో వాళ్ళ ప్రభావం కబంధహస్తం అయ్యేదానికి, అక్కడనుంచి

గ్రూపిజం తయారయ్యేదానికి, చీడ పురుగులు తయారయ్యేదానికి అక్కడ మొదలుపెడుతుంది. ఇవన్నీ అక్కడ మొదలుపెట్టినప్పుడు, ఈ ఎన్నికలు జరిపే అధికారి, గట్టిగా, తాను వ్యక్తిగా నిలబడి తన విద్యుక్త ధర్మాన్ని నిలబెట్టాలనే దృక్పథంతో, నిశ్చయంతో ఉండగలిగినప్పుడే ఈ ఎన్నికల ప్రభావం చాలవరకు ఉపయోగపడుతుంది. ఈ రోజు చూచినట్లయితే, మంత్రివర్యులు ఎవరైన చెప్పనీ, ఎన్నికలు వచ్చినప్పుడు ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడికే పోతారు. ఎన్ని instructions చేయవలెనో అన్ని instructions జారీ అయిపోతూనే ఉంటాయి. ఇలా జరిగేటటువంటి పద్ధతిలో—ఆ ప్రభుత్వోద్యోగికి ముందు తన భార్య పిల్లకాయలు ముఖ్యం. He has to save his skin. అందువల్ల తన ఉద్యోగాన్ని నిలబెట్టుకోవాలనేదానిలో అన్నింటికీ భయపడి లొంగిపోతున్నాడు. నాతో నిన్న ఒక ఉద్యోగి మాట్లాడుతూ, "నన్నే భయపెట్టాడండి, అంత పెద్దవాడు'' అని చెప్పాడు.

శ్రీ సి. వి. కె. రావు :—సహకార మంత్రిగారా ?

శ్రీ ఎ. మాధవరావు :—కాదు, ఇటువంటి వత్తిడి వారిపై వచ్చినప్పుడు పెద్దవారు కూడా లొంగిపోతూ వుంటారు. డెప్యూటీ రిజిస్ట్రార్ అనే వారు యిప్పుడు మన్న యంత్రాంగంలో పి. ఎ. టు కలెక్టర్‌గా వుండడంవల్ల సమాజంలో అతనికి అనేక మందితో అనుబంధాలు పెనవేసుకుని వుండడం వున్నందువల్ల, అతనిపై వ్యక్తిగతంగా వత్తిడి తీసుకురావడానికి అస్కారం వుంటుంది. జాయింట్ రిజిస్ట్రార్‌ను పెడితే కొంతవరకు ఎన్నికలు సక్రమంగా జరగడానికి అస్కారం వుంటుంది. ఆఫీసర్స్ పేరు అనేది మాత్రం ఒక నెపం కాదు. జాయింట్ రిజిస్ట్రార్ వుండాలనే దానిని మార్చడం ఒక దురుద్దేశంతోనే యీ మార్పు జరుగుతున్నదనుకోవాలి. వారిని గనుక వుంచితే, వారు ఆ సమయంలో ప్రమోషన్ వచ్చే రోజుల్లో కూడా వుండరు. జాయింట్ రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ అయ్యేటప్పటికి ఆ పుణ్యకాలం కాస్తా అయిపోతుంది. అందువలన, మామూలుగా ఆ అవకాశం, ఆశ వుండవు కాబట్టి వారిని పెట్టడం మంచిది. ఆ దృష్టితోనే యీ బిల్లును అపోజ్ చేయవలసి వస్తున్నది.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— అధ్యక్షా, ఒక చిన్న అమెండుమెంటు తెచ్చినందువల్ల సహకార ఉద్యమాన్ని అంతటినీ దృష్టిలో పెట్టుకుని గౌరవసభ్యులు సూచనలు చేశారు. వారి సూచనలకు నా ధన్యవాదాలు.

శ్రీ ఎ. మాధవరావు :—అది నిజం కాదంటారా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—నిజమని నేను ఒప్పుకోవడానికి తయారుగా లేను. ఒక విషయాన్ని నేను గౌరవసభ్యుల దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ కో-ఆపరేటివ్ సంస్థల ఎలక్షన్సుకు సంబంధించి చాలా సమగ్రంగా ఆలోచించి 64 లో ఒక చట్టం చేయడం జరిగింది. అంతకు ముందు యిదే మిత్రులు—ఒకసారి ఒకరు గనుక ప్రెసిడెంటు అయినట్లయితే, ఆయనే జీవితాంతం దానిని

వదలకుండా ప్రెసిడెంటుగా వుంటున్నారు—అని. ఇవాళ అదే అమెండుమెంటు ప్రభుత్వం తెచ్చింది. ఎలక్షన్ జరిగిన దానిలో ఏదయినా పొరపాటు జరిగితే దానిని యింకొక ఆఫీసరు చేతిలో పెట్టడం కాకుండా, డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టుకు, సబ్ కోర్టుకు జూరిస్‌డిక్షన్ యివ్వడం జరిగింది. ఇంకేమి చేయాలో నాకు అర్థం కావడం లేదు ఉద్యోగేతరులద్వారా జరిగితే వారు అధికారాన్ని అడ్డుపెట్టుకొనడానికి ఏదయినా చేస్తారని, ఇంపార్షియల్‌గా జరగడానికి ఉద్యోగుల చేతిలో పెట్టుతున్నారు—తక్కిన అమెండుమెంట్సు ఎట్లా వున్నప్పటికీ, ఎలక్షన్సుకు సంబంధించినంత వరకూ బాగా, సమగ్రంగా ఆలోచించి సవరణలు తేబడ్డాయి యిప్పుడు. అందులో, ఇంతకు ముందు కోటయ్యగారు చెప్పారు—40 రోజులకు ముందు రికార్డ్సు తీసుకుని ఎలక్షన్సు జరుపుతారు; ఎక్కడయినా డిస్‌ప్యూట్సువస్తే జ్యుడిషియల్ ఆఫీసర్‌కు అప్పగించడం జరుగుతుంది, ఎలక్షన్సు న్యాయంగా జరగడానికి యింకా మంచి సూచనలు యిస్తే....

శ్రీ ప్రగడ కోటయ్య :—ఎలక్షన్ డిస్‌ప్యూట్సుకు సంబంధించి ట్రిబ్యునల్స్, కోర్టులకు వెళ్లడానికి అవకాశమున్నదని తెలుసు. ఎలక్షన్సు జరుపుతూ జరుపుతూ మధ్యలో ఆపిన తరువాత మళ్లీ ఎలక్షన్సు జరిపించడానికి యీ చట్టంలో ప్రొవిజన్ ఏమీలేదు. దానిని అడ్డంపెట్టుకుని ఉద్యోగులను పర్సనల్ యిన్‌స్ట్రుమెంట్సుగా వేస్తున్నారు. అది చాలా పొరబాటని మనవిజేస్తున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—వారు తొందరపడుతున్నారు. నేను ఆ విషయాన్ని గురించే చెప్పబోతున్నాను. ఎలక్షన్ డేట్ ఎనౌన్స్ చేసిన తరువాత, నోటీసెస్ సర్వ్‌చేసిన తరువాత ప్రభుత్వంగాని, ఎవరుగాని జోక్యం కల్పించుకొనడానికి అవకాశంలేదు. ప్రభుత్వానికి ఏమీ సంబంధంలేకుండా, యింపార్షియల్‌గా ఎలక్షన్స్ జరపడానికి ఏర్పాటుచేయడం జరిగింది. డేట్ ఫిక్స్‌చేసి, నోటీసెస్ సర్వ్ చేసిన తరువాత ఎవరు జోక్యం కల్పించుకొనడానికి వీలులేదు; జ్యుడిషియల్‌గా స్టే వస్తేతప్ప యింకేమి చెయ్యడానికీ వీలులేదు. ఈ విధమైన చట్టం చేసిన తరువాత, ఉద్యోగులుకూడా వారికి లొంగి, వీరికి లొంగి అక్కడ, యిక్కడ ఎలక్షన్సు జరపకుండా పోతున్నారు అన్నారు. ప్రభుత్వదృష్టికి వచ్చిన వాటన్నింటిలో తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఒక డెప్యూటీ రిజిస్ట్రార్‌ను రిపర్టుచేయడం జరిగింది. కొంతమందిని సస్పెండ్‌చేయడం కూడా జరిగింది. ప్రభుత్వదృష్టికి ఎక్కడయినా యిటువంటి సంఘటనలు జరిగాయి అనివస్తే దానికి బాధ్యులైన ఉద్యోగులపై తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇకమీదట కూడా జరుగుతుంది. అది అందరికీ తెలుసు. ప్రభుత్వస్థాయిలో మాత్రం ఏ విధమైన జోక్యంలేదని మనవిజేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—ఆ సబ్-రిజిస్ట్రార్ వారికి అనుకూలంగా చేయకపోతే....

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—మనం చూస్తున్నాము. యిటువంటి ఆరోపణలు వస్తూనేవుంటాయి. మనం నాలుగుసార్లు జనరల్ ఎలక్షన్సు చూసాము. పది సార్లు కో-ఆపరేటివ్ ఎలక్షన్సు చూశాము. ఎలక్షన్సు జరిగిన తరువాత రానివారు నిరంతరం ఏదో ఒకవిధంగా ఆరోపించడం సహజమే. అదే ధోరణిలో దీనినికూడా

నేను తీసుకుంటున్నాను. వావిలాల గోపాలకృష్ణయ్యగారు యీ సంస్థల గురించి ఏదయినా ఒక సమగ్రమైన చట్టం తీసుకురావాలని చెప్పారు. సమగ్రంగా ఒకసారి ఆలోచించి 1964లో తెచ్చాము. నా ఉద్దేశం—కొన్ని సవరణలు తేవాలని, అప్పుడొకటి యిప్పుడొకటి తీసుకురావాలనే వుద్దేశం ప్రభుత్వానికి లేదు. 64లో కొంత వరకు సమగ్రంగా ఆలోచించి, తీసుకువచ్చారు. దాని అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని మరొకసారి చట్టానికి అమెండుమెంటు తీసుకురాదలచుకున్నప్పుడు దూరదృష్టితో ఏ యిబ్బందులూ లేకుండా చేయడం మంచిది. ఒక చిన్న అమెండుమెంటు హైకోర్టు వారు ఆర్డరు యిచ్చినందువలన, తెస్తేనే దానికి యింత అపాదించారు. ముఖ్యంగా, సహకార సంఘాలలోని లోపాలు సవరించి వాటిని బాగుచేయాలనే ఉద్దేశంవున్నప్పుడు సవరణలు తీసుకురాదలచుకున్నప్పుడు దూరదృష్టితో, అందరినీ కన్సల్ట్ చేసి తీసుకు రావడం మంచిది. దానికి యింకా కొంత టైము పడుతుంది. ఇప్పుడు తీసుకు వచ్చినది చాలా చిన్న విషయం.

సి.వి.కె. రావుగారు అమెండుమెంటు గురించిగాకుండా జనరల్‌గా చెప్పారు. ఇవాళ యిది రావడానికి గల పరిస్థితికూడా తమకు తెలుసు. 64లో మనం చట్టం సవరించినప్పుడు యీ డెవలప్‌మెంట్సు మనం ఆలోచించలేదు, అనుకోలేదు. ఈనాడు వుండే పరిస్థితులలో జిల్లా లెవెల్‌లో ఒక స్థాయిగల ఆఫీసర్‌పై బాధ్యతపెట్టి పనులు చేయిస్తే దానివల్ల ప్రజానీకానికి కొంత మేలు జరుగుతుందని ప్రభుత్వం ఒక ఎక్స్‌పెరిమెంటు చేస్తుంది. దానివలన ఫలితాలు కూడా బాగా వస్తున్నాయని మా ఉద్దేశం. జాయింట్ రిజిస్ట్రార్‌ను యిందులోనుండి తీసివేశారు అన్నారు. అక్కులో రిజినల్ జాయింట్ రిజిస్ట్రార్స్ జరపాలని వున్నది; దానిపై కోర్టుకుపోవడం, కొట్టివేయడం జరిగింది. అమెండుమెంటు తీసుకొచ్చారు అన్నారు. ఎలక్షన్సు జరపకుండా వుంచమంటారా? చాలా కొద్ది సంస్థలు స్పెషల్ ఆఫీసర్స్ చేతుల్లో వున్నవి. న్యాయంగా ఎన్నికలు జరిపి, ఎన్నుకోబడిన వారికి ఆ బాధ్యత అప్పగించాలని ప్రభుత్వం చూస్తున్నది. నోటీసెస్ సర్వ్‌చేసిన తరువాత ఒక్క కోర్టుకుతప్ప అందులో జోక్యం కలిగించుకోడానికి ఎవరికి వీలులేదు. ప్రభుత్వం ఏదో దృష్టిలో పెట్టుకుని ఈ విధంగా చేస్తున్నదని, ఏదో ఊహించుకొని అనుమానపడడం సరికాదని మనవిజేస్తున్నాను. నేను కోటయ్యగారికి ఒక్కటే చెప్పదలచుకున్నాను. ఎక్కడ ఏ సంఘటన జరిగినా, దానికి సంబంధించి ప్రభుత్వం ఆ ఉద్యోగులపై తప్పకుండా చర్య తీసుకుంటుంది. నిష్పక్షపాతంగా ఎన్నికలు, ఉద్యోగులద్వారా జరపాలని డెప్యూటీ రిజిస్ట్రార్‌కు అధికారం యిస్తున్నారు. జాయింట్ రిజిస్ట్రార్‌ను ఎందుకు పెట్టలేదు? అన్నారు. జాయింట్ రిజిస్ట్రార్‌ను తీసివేసింది ఎక్కడ? కనీసం డెప్యూటీ రిజిస్ట్రార్ హోదాకు తక్కువకాకుండా వుండాలని చెప్పడం జరిగింది. జాయింట్ రిజిస్ట్రార్స్ ముగ్గురు నలుగురు కంటే ఎక్కువలేరు. దాదాపు నూరు సంస్థలవరకు వున్నాయి. వీరే వీటన్నింటి ఎన్నికలు జరపాలంటే ఎంతకాలం పడుతుందో ఆలోచించండి. ఎన్నికలు జరగకపోతే స్పెషల్ ఆఫీసర్ వుండవలసివస్తుంది. అందువలన డెప్యూటీ రిజిస్ట్రార్ హోదాకు తక్కువ కాకుండా వుండాలనడం జరిగింది. ఆ రాంక్ తక్కువేమీ కాదు. డెప్యూటీ రిజిస్ట్రార్‌ను చిన్నచూపు చూడడం మంచిదికాదు.

ఈ ఎలక్షనులకు సంబంధించినంత వరకు చట్టములో క్లియరుగానే వుంది. అదే ప్రభుత్వ విధానం, ఉద్యోగస్థులకుగాని, ప్రభుత్వ స్థాయిలోగాని యిందులో జోక్యం కలిగించుకోడానికి వీలుండకూడదనే వుద్దేశంతోనే 64 లో చట్టం సవరణ చేశాము. ఇది హైకోర్టునుంచి వచ్చినదానిదృష్ట్యా తెచ్చిన అమెండుమెంటు తప్ప ఇందులో ఇంకేమీ లేదు. ఇందులో వున్న విషయాలకంటే ఎక్కువగా ఊహించవద్దని వినయ పూర్వకంగా మనవిచేస్తూ, దీనిని బలపరచవలసిందని కోరుతున్నాను.

శ్రీ వి. పాలవెల్లి :—ఎవరైనా ఉద్యోగస్థులు జోక్యం కలిగించుకుంటే మా దృష్టికి తెస్తే చర్యలు తీసుకుంటున్నాము, తీసుకున్నాము అన్నారు. విజయభాస్కర రెడ్డిగారంటే వ్యక్తిగతంగా మాకు విశ్వాసం. గౌరవం వున్నాయి. కాని జిల్లా లెవెల్‌లో తెలిసో తెలియకో తప్పుడు ఆర్డరులు వేస్తున్నారు. వాడుకూడ నేను ఉదహరించినదాని విషయంలో స్టే ఆర్డరు యిచ్చారు. మంత్రిగారు ఇంటర్‌ఫియర్ కావడానికి లేదు, అయినా సరే మంత్రిగారు స్టే ఆర్డరు యిచ్చినదానిని అక్కడ వారి క్రింది కాబేదారులు అమలు చేయకుండా వుంటున్నారు. సర్వేపల్లిణం తాలూకాలోని ఆ సొసైటీ వారి దృష్టిలోకూడ వున్నది. 67 వ సంవత్సరం జనవరిలో చట్టబద్ధంగా జరిగిన ఎలక్షనులలో డ్యూలీ ఎలక్టెడ్ వారికే అధికారం వస్తుంది ; నేను ఒక ఉదాహరణ చెప్పాను. స్పెషల్ కేడర్ డెప్యూటీ రిజిస్ట్రారును . ఆయన పి. ఎ. లు టు ది కలెక్టర్—అడిగితే ఇందులో డీప్ రూటెడ్ పొలిటీషియన్స్ ఇంటరెస్ట్సు వున్నాయని చెప్పారు. స్పెషలు కేడరువారె యిట్లా వుంటే ఇంక డెప్యూటీ రిజిస్ట్రారులు ఎక్కడ ? వారికి లొంగకుండా ఎట్లా వుండగలుగుతారు ? అందువల్ల, ఆ స్థాయి పెంచమని, యీ అన్యాయాలను సవరించమని కోరుతున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—నాకు పూర్తిగా డిటెయిల్సు లేవు కాని వారు చెప్పినదానినిబట్టి చూస్తే ఇది ఎలక్షనులకు సంబంధించినది కాదు; యాక్టులో డెప్యూటీ రిజిస్ట్రారు, జాయింట్ రిజిస్ట్రారు, రిజిస్ట్రారు చేసేదానికి అపెలెట్ పవర్సుకూడా వున్నాయి. ప్రెశిడెంటు ఎలక్షనుకు కోరం వుండవలసిన అవసరం లేదని ఎవరో ఆర్డరుయిస్తే అది సరియైనది కాదని వారు అపీలుచేస్తే ప్రభుత్వం దానిని విచారించాలా లేదా ? రిజిస్ట్రారు చెప్పినది కరెక్టుకాదని లీగల్ డిపార్టుమెంటువారు అంటున్నారు. యాక్టులో అపీలుకు ప్రొవిజను వున్నప్పుడు ప్రభుత్వం తప్పకుండా ఉపయోగిస్తుంది. ఒక అన్యాయం జరిగినప్పుడు అపీల్సు, రివిజను వుండకపోతే న్యాయం వుండదని మనం అంటూనే వుంటాము. ఈ విషయంలో డిటెయిల్సు చూచి, ఆలోచిస్తాము.

Sri B. Ratnasabhapathi :—There is no provision for appeal in the Act. How can an appeal be entertained when it is not provided in the Act.

Sri K. Vijayabhaskara Reddy :—As I told, I am not aware of the details. It has nothing to do with the elections. It is not about how the election is conducted. It is a clarification. Definitely the Government says that there is justification to entertain the appeal.

Sri C. V. K. Rao :—The object of this particular amendment is, to vest power in the officials to whom we may refer an irregularity

but they are not able to remedy the situation. What they are doing is not setting the light of the day. How can you expect justice to be done if some official man is vested with power when bigger people are not able to do it.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, నేను రెయిజ్ చేసిన పాయింట్సు క్లారిఫై కాలేదు. సెక్షను 31 ను మనం అమెండు చేస్తున్నాము. అందులో ఏ కారణం చేతనయినా టైము లోపల జరపడం సాధ్యం కాకపోతే, అప్పటికి బోర్డు టరం ఎక్స్పైర్ కాకపోతే బోర్డు టరమును రిజిష్ట్రారుగారు ఎక్స్టెండు చేయవలెను అని స్పష్టంగా వున్నది. కాని ఎలక్షనులు జరుపుతూ, జరుపుతూ ఆగితే ఏమి చేయాలనేది చట్టం మొత్తంలో లేదు. చట్టాన్ని సవరించుకోవాలి తప్ప మరొక మార్గం లేదు. కాని, ఎలక్షనులు జరగలేదు, మనకు ఇంకా పది రోజుల టైము ఉన్నది, బోర్డులైఫ్ ఉన్నది. అప్పుడు బోర్డు టరం ఎక్స్టెండు చేయవలసిందేతప్ప ఆ సెక్షను దాటిపోయి 32 వ సెక్షనుకు వెళ్ళి పర్సన్ ఇన్‌చార్జిని అపాయింట్ చేయాలంటున్నారు. జనరల్ బాడీని కన్వీన్ చేసి ఎలక్షను జరపటానికి సావకాశం లేని పరిస్థితులలో పర్సన్ ఇన్‌చార్జి వస్తాడు తప్ప బోర్డు టరమును ఎక్స్టెండు చేయవలసిన పరిస్థితులలోకూడ గవర్నమెంటు ఆ సెక్షనును ప్రక్కకు పెట్టి మరొక సెక్షను క్రింద వారికి కావలసిన పర్సన్‌ను పర్సన్ ఇన్‌చార్జిగా అపాయింటు చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసరు అన్నా పర్సన్ ఇన్‌చార్జి అన్నా ఒక్కటే — పేరు మార్చుకున్నారు తప్ప. వారికి కావలసిన మనిషిని తెచ్చుకోడానికి ఇట్లా చేశారు. ఎలక్షనులలో ప్రభుత్వం సరాసరి జోక్యం చేసుకోలేదు. ఎలక్షనులు ఎక్కడో ఒకచోట నిలుపుదల చేయడానికి, బోర్డు టరం ఎక్స్టెండు చేయకుండా వారికి సంబంధించిన మనిషిని పర్సన్ ఇన్‌చార్జిగా వేసినచోట ఇంటర్‌ఫియరెన్సు జరుగుతోందని మనవిచేశాను. అటువంటిది కావాలంటె రుజావు చేసుకోవచ్చు. ఆక్టులో ఉన్న ప్రొవిజన్సు సక్రమంగా అమలుజరపాలని, ఎలక్షనులు ఆగిపోయినప్పుడు ఏమి చేయాలనేదికూడా చట్టాన్ని అమెండుచేయాలని చెబుతున్నాను.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1968, as reported by the Regional Committee be read a second time."

The motion was adopted.

CLAUSE 2.

Mr. Speaker :—The question is :

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted

Clause 2 was added to the Bill.

CLAUSE 3.

Sri Vavilala Gopalakrishnayya : —Sir, I beg to move :

"In Clause 3, after the words "Collector" insert the words "or such other officers of the Co-operative Department not below the rank of Deputy Registrar of Co-operative Societies."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నా అమెండుమెంటు యీ విధంగా వుంది.

"In clause 3, after the word "Collector" insert the words "or such other officer of the Co-operative Department not below the rank of Deputy Registrar of Co-operative Societies."

కలెక్టరు అనే పేరు తీసివేసి or such other officer of the Co-operative Department not below the rank of Deputy Registrar of Co-operative Societies—" చేర్చుమని కోరుతున్నాను. దానిపైన ఏ హోదాలో ఏ పేరుపెట్టుకున్నా-అడిషనల్ రిజిష్ట్రార్ అనవచ్చు, జాయింటు రిజిష్ట్రార్ అనవచ్చు, అసిస్టెంట్ రిజిష్ట్రార్ అనవచ్చు-ఏ పేరైనా పెట్టుకోవచ్చు. కాని డిప్యూటీ రిజిష్ట్రారు రాంకుకు తక్కువవాడు వున్నాడు అంటే-ప్రభుత్వం ఎప్పటికప్పుడు యిబ్బంది పడి పిన్‌మీల్‌గా లేకుండా వుండడానికిగాను యీ అమెండుమెంటు తెచ్చాను. వారు రోజూ యిబ్బంది పడుతూ మమ్ములనుకూడ యిబ్బంది పెడుతుంటే ఇంక చేసేదేమీ లేదు. I think the Government will accept because it will be appropriate for their vagaries.

Sri K. Vijayabhaskara Reddy :—I am sorry, Sir, the amendment of Sri Vavilala Gopalakrishnayya cannot be accepted.

(Mr. Speaker in the Chair)

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— వారి ఉద్దేశం మా ప్రకారం కలిగించాలని ఎవరైనా డిప్యూటి రిజిష్ట్రారు అని వేయడానికి లేదు. ఆయనకు కొన్ని స్టాట్యుటరీ పవర్స్ ఉన్నాయి. He passes some orders; again over the orders that he has passed he cannot be a judge. Only a higher authority can do it.

అందువల్ల సవరణను ఒప్పుకోడానికి లేదు. మాపై ఉన్న సదుద్దేశానికి చాలా సంతోషం.

Mr. Speaker :—The question is :

" In clause 3 after the word "Collector" insert the words "or such other officer of the Co-operative Department not below the rank of Deputy Registrar of Co-operative Societies."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

" That Clause 3 do stand part of the Bill "

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSE ENACTING FORMULA AND LONG TITLE.

Mr. Speaker :— The question is :

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Vijayabhaskara Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Co-operative Societies(Amendment) Bill, 1968, be read a third time."

Mr. Speaker : —Motion moved.

*(Pause)*

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1968, be read a third time."

The motion was adopted.

## THE ANDHRA PRADESH LAND IMPROVEMENT SCHEMES BILL, 1968.

Sri V. B. Raju :—Sir, the Minister for Agriculture is away from the station and I am moving the Bill.

శ్రీ కె. గోవిందరావు :—ప్రశ్నలైతే ఓరల్‌గా ఆథరైజ్ చేయడం సాంప్రదాయంగా ఉంది. బిల్లు ఐనప్పుడు రిటెన్ ఆథరైజేషన్ లేకుండా మరొక మంత్రిగారు వచ్చి ప్రవేశపెడితే సీరియస్‌నెస్ లేకుండా పోతుంది.

Mr Speaker :—I can assure you that he will not deny the authorisation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—డీమ్డ్ టు హేవ్ బీన్ ఆథరైజ్డ్— అంతే. మన వ్యవసాయ మంత్రిగారు తాను కౌరవులలో ఉన్న పాండవుణ్ని అంటున్నాడు. అలాంటప్పుడు కౌరవులలో ఉన్న ఏ దుశ్శాసనుడో తీసుకువస్తే ఏమి లాభం ? ఏ భీముడో తీసుకువస్తే తప్ప—

Sri V. B. Raju :—On behalf of the Minister for Agriculture, I beg to move :

"That the Andhra Pradesh Land Improvement Schemes Bill, 1968, be read a first time."

Mr. Speaker : —Motion moved.

Sri C. V. K. Rao :—On a point of order,- here is a Bill which has been signed by the Minister for Agriculture. and both the Memorandum regarding Delegated Legislation and the Statement of objects and Reasons form part and parcel of the Bill and also the Financial Memorandum to this Bill should be signed by the Minister concerned: it cannot be left to be signed by the Secretary. Now it is left to be signed by the Secretary as though it is not an important thing Without a Financial Memorandum the Bill cannot be complete. The

Financial Memorandum is not signed by the Minister himself and therefore I raise this objection as such.

Sri V. B. Raju :—The Financial Memorandum is printed and released by the Secretary Legislature. About the Statement of Objects and Reasons and Memorandum regarding Delegated Legislation, it has been signed by the Minister.

Mr. Speaker :—The original thing has been signed by the Minister. These are all copies. Your objection on a point of order is overruled. The Original Memorandum has been signed by the Minister himself

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తమరు రూలింగ్ ఇచ్చిన తరువాత చెప్పేది లేదు కాని తమ దృష్టికి ఒకటి తీసుకురావాలి. మీరు బిల్లు తెచ్చారు మంటె మేము సంతకం చేయాలి కాదా. మా సంతకం అయితే తరువాత సెక్రటరీ చేస్తాడు.

మిస్టర్ స్పీకర్ :—సైనెడ్ వి. గోపాల కృష్ణయ్య అని తరువాత చేస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సెక్రటరీగారి గురించి అనుమానం లేదు. మంత్రిగారి గురించే అనుమానం.

శ్రీ ఎ. మాధవరావు :—సైనెడ్ అని కూడా లేదు.

శ్రీ వి. బి. రాజు :—కాపీ ఉంది. ప్రింట్ కాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వి. బి. రాజుగారి సంతకం కోసం కాపీ ఉంచారేమో.

Mr. Speaker :—It is all too technical. He need not stand on that.

Sri V. B. Raju :—Sir, this is an important Bill. There were two Acts previously-The Land Improvement Schemes (Contour Bunding and Contour Trenching) Act, 1949 in Andhra area and the Land Improvement Act, 1953 in Telangana area.

శ్రీ వి. బి. రాజు ;—అధ్యక్షా లాండ్ యింప్రూవ్‌మెంటుకు సంబంధించి ఆంధ్ర ఏరియాలో ఒక చట్టం, తెలంగాణ ఏరియాలో మరొక చట్టం ఉంది. రెండు రీజియన్సుకు రెండు చట్టాలున్నవి. రెంటి ఉద్దేశం భూసారాన్ని కాపాడాలనే. రెంటిని కలిపి ఇంటిగ్రేట్ చేసి ఈ బిల్లు తీసుకురాబడింది. ఇక్కడ ఆబ్జక్ట్సులో చెప్పినట్లు రెండు శాసనాలను ఏకంచేసి రెండు ప్రాంతాలలోను యూనిఫార్మిటీ తీసుకురావాలనేది ప్రధాన ఉద్దేశం. ప్లానింగ్ కమిషన్‌వారు సలహా యిచ్చారు. స్టేటు లా కమిషన్ వారు ఒక మోడల్ బిల్లు తయారు చేసి ఇచ్చారు. దీని ఆధారంగా చేసుకొని బిల్లు తెచ్చారు. Without preservation of soil and improvement of soil and without land development there cannot be agricultural development నాలుగవ ప్రణాళికలో వ్యవసాయ ఉత్పత్తి ప్రతి సంవత్సరం 5 పర్సెంటు పెరగాలని

ధ్యేయం. దీనిని సాధించాలంటే పెద్దపెట్టున ఈ కార్యక్రమం మనం తీసుకోక తప్పదు. అధిక వ్యవసాయ ఉత్పత్తికి రెండు ముఖ్యమైనవి వున్నాయి. ఒకటి భూసారం, రెండు నీరు. ఇవి రెండు ఉంటేనే మంచి విత్తనాలు వేసినా, పెస్టిసైడ్స్ వాడినా, మెషినరీ వాడినా ప్రయోజనం వుంటుంది. మన రాష్ట్రంలో పెద్ద రివర్ సిస్టం క్రింద వ్యవసాయ అభివృద్ధి బాగా సాధించినప్పటికి ఇంకా చాలా భాగం మన వ్యవసాయం మేఘంమీదనే ఆధారపడి వుంది. మేఘంనుంచి కురిసే వర్షం సకాలంలో కురిస్తేనే ఏమైనా ప్రయోజనం ఉంటుంది. మన ప్రభుత్వం పెద్ద నిర్ణయం తీసుకున్నది. పైనుంచి వచ్చే నీరు సకాలంలో దొరుకదు కనుక భూగర్భంలోంచి నీరు తీస్తేనేకాని వ్యవసాయానికి భవిష్యత్తు లేదుకనుక పెద్దపెట్టున నాలుగవ ప్రణాళికలో దీనిని చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మనం చేయబోయే శాసనఫలితంగా ఏర్పడబోయే సంస్థ భూసారాన్ని కాపాడటం, భూమిలోనుండి నీరు తీయడం ప్రధాన కార్యక్రమంగా చేయవలసి ఉంటుంది. నాలుగవ ప్రణాళికలో ప్రతి సంవత్సరం 5 పర్సంటు వ్యవసాయ ఉత్పత్తి పెరగాలంటే మెరక వ్యవసాయం బాగుపడాలి. డెల్టా సిస్టముల క్రింద ఉన్న రైతులకే అక్కడ అభివృద్ధి వదలిపెట్టవచ్చును. అక్కడ వున్న పెట్టుబడి శక్తి, నీరు, భూసారం సరియైన ఉత్పత్తినే తీసుకువస్తున్నాయి. అందులో ఎక్కువ ప్రయత్నం చేసినా ఉత్పత్తి పెరిగేది ఏమీ లేదు. ఉత్పత్తి పెరగవలసిన చోట్లు ఏవంటే రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రప్రాంతంలో అప్ లాండ్స్. అక్కడ వున్న భూమిని మనం బాగుచేయాలి. ఇప్పుడే మనవిచేశాను, రెండుకోట్ల ఎకరాల భూమి సారాన్ని పెంచాలి. ఈ శాసనంయొక్క ఉద్దేశ్యము భూసారాన్ని పెంచడానికి తీసుకోవలసిన కార్యక్రమం అది ఎట్లా చేపట్టవలె అని. ఈ బిల్లులో ప్రతి జిల్లాకు ఒక కమిటీ యేర్పాటు చేయాలి. అధ్యక్షా, సెక్షను (3) క్రింద

"Whenever it appears to the Government that in any area it is desirable to provide for the conservation of sub-soil water or the prevention or mitigation of erosion of lands, the Government may, by notification in the Andhra Pradesh Gazette, declare the area to be a notified area for the purposes of this Act. కనుక మొట్టమొదట ప్రభుత్వం యేమి చేస్తున్నదంటే ఫలానా ఏరియాస్ ఙనికూడా అభివృద్ధిని సాధించవలసిన అవసరం ఉంది. నీటిని ఆపాలనండి భూసారాన్ని పెంచడానికి ఈ కార్యక్రమం అంతా చేస్తుంది. చేసిన తరువాత ప్రతి జిల్లాకుకూడా ఒక్కొక్క కమిటీ ఏర్పాటు చేస్తుంది. Upon the publication of an order under section 4.

In respect of any notified area or part thereof, the Government may by order publish in the Andhra Pradesh Gazette regulate, restrict or prohibit ఏ ప్రాంతంలో ఏ విధముగా భూమిని అక్వయిరు చేయాలంటే ఏదయినా పబ్లికు పర్పసుకోసం భూమిని తీసుకోవాలంటే గెజిటులో ఎట్లా నోటిపై చేస్తారో ఏ భూమినైనా అభివృద్ధి చేయాలంటే నోటిఫై చేయడం, నోటిపై చేసిన తరువాత అక్కడ కొన్ని విషయాలలో ఆటంకాలు యేర్పాటు చేయడం భూమిని ఫర్దరుగా డెవలప్ చేయకుండా అక్కడ క్వారీ చేయకుండా అక్కడ అభివృద్ధి కార్యక్రమానికి ఆటంకపరిచే ఏదయినా కార్యక్రమం ఉంటే అరికట్టడానికి ప్రభుత్వం ఆర్డర్సు కూడా యిస్యూ చేస్తుంది. చేసిన తరువాత ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు

చేస్తుంది. The Committee con ists like this. The District Collector will be the Chairman. Then Members: Chairman, Zilla Parishad, the Assi tant Soil Conservation Officer, one person representing the agriculturists in the district to be nominated by the Government, or as the case may be, by the District Collector where he is authorised by the Government in this behalf. Such of the President of the Panchayat Samithis having jurisdiction over the area notified under section 3. వారందరూ సభ్యులు అవుతారు. The Assistant Soil Conservation Officer shall be the Secretary of the Committee. ఈ రకంగా ప్రతి జిల్లాకు ఒక కమిటీ ఏర్పాటు అవుతుంది. ఏ భూమి అయితే నోటిఫై చెయబడినదో ఆ భూమిలో దీనిని ఆటంకపరిచే కార్యక్రమాన్ని నిరోధించ డానికి ఒక ఆర్డరు యిస్యూ చేసినాము. ప్రభుత్వ పక్షాన వీరందరికీ కూడా కలెక్టరుగారు నోటీసు యివ్వడం. నష్టం ఉంటే నష్టాన్ని భర్తీ చేయడానికి కాంపెన్సేషన్ యివ్వడం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అందులో అందరూ ఆఫీషియల్సే ఉన్నారు.

శ్రీ జి. శివయ్య :—ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు ఆ కమిటీలలో లేరు.

శ్రీ వి. బి. రాజు :—ప్రజాప్రతినిధులంటే కేవలం శాసనసభ్యులు మాత్రమే కాదు కదా ?

శ్రీ సి. వి. కె. రావు :—వారికి కావలసిన వారిని వేస్తారు.

శ్రీ వి. బి. రాజు :—తరువాత కమిటీ ఏర్పడుతుంది. Broadly it consists of the representatives of the people mostly. అంతే కాని అఫీషియల్సు డామినేటు చేసే కమిటీ కాదు.

Mr. Speaker :—Why not one of you give an amendment ? You can give an amendment after it comes from the Regional Committee.

శ్రీ వి. బి. రాజు :—ఈ కమిటీలయొక్క పని ఏమిటంటే స్కీమ్సు తయారు చేస్తారు. నోటిఫైడ్ ఏరియాలో స్కీమ్సు చేయాలి. అవి పబ్లిష్ అవుతాయి. దీనికి అబ్జెక్షన్స్ ఉంటే సర్వే నంబరులోగాని మరొక అంశంలోగాని ఉంటే అబ్జెక్షన్స్ తెలియపరచవచ్చు, ఎక్కడయినా కూడా 50% మందికి ఎక్కువగా పట్టాదారులు అభ్యంతరం చెప్పారనుకోండి. ప్రభుత్వం దగ్గరకు వస్తే ప్రభుత్వం పరిశీలించి ముద్ర వేసి నడపవచ్చు. అంటే ఆ స్కీము అమలులో పెడతారు. ఆఫీసరు అప్పాయింటు అవుతారు. స్కీము ఖర్చు ఎట్లా రాబట్టుకోవాలో సూచించబడింది. ఇది ప్రభుత్వ పరంగా జరుగకపోతే ముఖ్యంగా రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న జిల్లాలలో మెట్ట ప్రాంతాలలో అభివృద్ధి ఉండదు. సాయిల్ కన్సర్వేషను, కాంటూరు బండింగు ప్రోగ్రాం, కాంటూరు ట్రెంచింగ్ ప్రోగ్రాం ఫర్ అఫోరెస్టేషను ప్రతి సర్వే నంబరుకు కాదు. వేయి ఎకరాలు, రెండువేల ఎకరాలు ఏదయినా లెవెల్సును బట్టి, కాంటూర్సు, జియోగ్రఫీ టోపోగ్రఫీని బట్టి జరుగుతుంది. దీనికి ఎందుకు ప్రాధాన్యత ఉందంటే మహారాష్ట్రలో కాంటూరు బండింగు ఏకరేజి 75 లక్షల ఎకరాలు. మన రాష్ట్రంలో 4,35,000 ఎకరాలు, ఎంతో వెనుకబడి ఉన్నాము.

లాండ్ డెవలప్మెంటు చేయవలె. భూసారాన్ని కాపాడవలె. ఏదో బావులకు సబ్సిడీ యిచ్చి వాటరు తీయడానికి ప్రయత్నం చేస్తున్నాం. వేలకొలది బావులున్నాయి. ఎర్రగొండపాలెం పూళ్ళ సుబ్బయ్యగారితో వెళ్ళాను. మూరు గజాలకు ఒక బావి ఉన్నది. పంపు సెట్సుతో ఎనర్జైయిజు చేసి నీరు తీసివేస్తున్నాము. దానివల్ల వాటరు టేబిలు క్రిందికిపోతున్నది. రైతులు బావులు యిచ్చినారు, ఎలక్ట్రిసిటీ యిచ్చినారు నీరు లేదు అని గోలపెడుతున్నారు. కొప్పు ఉంటే కదా పూలు పెట్టుకోవడం, కొప్పు లేకపోతే పూలు పెట్టుకోవడం ఎట్లా ? అట్లాగే నీరు ఉంటేకదా పంపు సెట్సు పెట్టుకోవడం. నీరు లేకుండా పంపు సెట్సు పెడితే యిసుక తీస్తాం. ఇది చులకనగా చెప్పడం లేదు. The major problem is water table. బ్యాంకులో డబ్బు డిపాజిట్టు చేయకుండా చెక్కులు యిస్తుంటే ఏమి లాభం ? భూమిలోకి నీరు పంపించకుండా నీరు ఎంతకాలం లాగుతాం ? అమెరికాలో కూడా యీ ప్రాబ్లెం వచ్చింది. వాళ్ళ యిండస్ట్రీస్‌కి ఫ్రెష్ వాటరు దొరకడం లేదు. భూమిపైన నీరు ఎవేపరేటు అయిపోతుంది. వర్షాకాలంలో భూమిని పగలగొట్టి లోపలికి నీరు పంపిస్తున్నారు. మిగతా కాలంలో పంపులు పెట్టి లిఫ్టు చేసుకుంటున్నారు. మనం ఏమి చేస్తున్నాము. భూమి మీద నీరు ఆపాలనుకుంటున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అట్లా కాకుండా ఎట్లా ?

శ్రీ వి. బి. రాజు :—టెక్నికలుగా సైంటిస్టు చెప్పిన విషయం. పొలిటీషియను చెప్పిన విషయం కాదు. భూమి మీద నీరు ఆపితే ఆవిరి అయిపోయింది. It is subject to evaporation. Fresh water is a scarce commodity. భూమి మీద సాల్ట్ వాటరు. ఇకముందు వచ్చే 10–15 సంవత్సరాలు జాగ్రత్త పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఎంత నీరు తీసుకుంటామో అంత నీరు భూమిలోకి పంపించాలి. గొట్టాలు పెట్టి నీరు, రెయిను వాటరు యింకించితే మన బావులలో వాటరు టేబిలు పెరుగుతుంది. It is not only soil conservation, it is water percolation scheme also. It is very essential.

శ్రీ ఎ. మాధవరావు :—అప్పుడు సిల్టింగ్ వస్తుంది.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు. రీజియనలు కమిటీకి పోవలసి ఉంది. ఈ అసెంబ్లీ సిటింగులోనే తేవాలి కాబట్టి గౌరవసభ్యులు దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు (నాగూర్) :—వారు కలవిప్పించినది చక్కగానే ఉంది, అనుకూలంగానే ఉంది కాని నా మనవి ఒకటి ఉంది. మా ప్రాంతంలో చాలవరకు బంజరులు ఫారెస్టులు ఉన్నాయి. వేల కొలది ఎకరాలు ఉన్నప్పటికి వారు ఫారెస్టు అక్విజిషను క్రింద తీసివేస్తున్నారు. పండవలసింది. ఫారెస్టులో లేనటు వంటిది, చెట్టు గడ్డి లేనటువంటి ఫారెస్టు చేసేటప్పటికి ప్రభుత్వానికి డబ్బులేదు. ప్రజలకు బ్రతుకు లేదు. అక్రమంగా ఫారెస్టు డిపార్టుమెంటు లేనిపోని అక్విజన్సు చేయకుండా బీద ప్రజలకు యిప్పించితే వారివల్ల ప్రభుత్వానికి డబ్బు వస్తుంది. వారు బ్రతుకుతారు. ఫారెస్టులో ఉన్న భూములలో ప్లాంటేషను పెట్టారు. చెట్టుకు 40

రూపాయలు ఖర్చుపెట్టారు కదా యిప్పటికి 15-20 సంవత్సరాలు కావచ్చింది. ఫలితం లేదు. ప్రజలకు ఉపయోగం కాకుండా చేశారు. ప్రభుత్వానికి లాభం లేదు. అంతకు ముందు ఎస్టేట్లు ఉండేటప్పుడు ఫారెస్టు రెవిన్యూ రెండున్నర లక్షల రూపాయలు మేరంగి కురుపాం ఎస్టేట్లకు వచ్చేది. బాబు; అలాంటిది కార్పొరేషనులోకి పోయి, కార్పొరేషనువల్ల గవర్నమెంటుకు డబ్బు వస్తుందని ఆలోచించారు గాని గవర్నమెంటుకు డబ్బు లేదు. పెద్ద మేడలు కట్టేశారు. దానికి ఖర్చయిపోయింది. వచ్చిన డబ్బంతా తీసేస్తున్నారు దినుసు పాడయిపోయిందంటున్నారు. ప్రభుత్వానికి నష్టమేకాని లాభం ఎలా వస్తుంది? లాభం లేని వ్యాపారం చేయుటకంటె వేలం వేస్తే డబ్బు వస్తుంది కదా 10, 50 వేల రూపాయిలలో గడ్డ కట్టుకొంటె వేల కొలది ఎకరాలు అభివృద్ధిలోనికి రావటానికి అవకాశం వుంటుంది. మా ప్రాంతం వంటి కొండ ప్రాంతాలలో చిన్న చిన్న గడ్డలు మరమ్మతుచేస్తే బాగుంటుంది. ప్రభుత్వానికి శిస్తు రావటానికి ప్రజలు అభివృద్ధికావటానికి అవకాశం వుంటుంది. Lift irrigation కు కూడా ప్రజలను share ఇవ్వమని అంటున్నారు. మా మేరంగి కురుపాం ఎస్టేటులో మైకా గ్రాఫైట్. ఇదివరలో తీయించారు. శక్తి చాలక ఆగిపోయింది. అది పూర్తి చేస్తే ప్రజలకు చిక్కులు తీరుతాయి. కనుక ఆ మైనింగ్ వర్క్సు చేయిస్తే బాగుంటుంది. బంజరు భూములు త్వరగా ఇప్పించాలని కోరుతూ సెలవు తీసి కొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ బిల్లు తీసుకురావటం బాగానేవుంది. కాంటూర్ బండింగ్ ప్రధానంగా ఉద్దేశించాము. కాంటూర్ బండింగ్ మాచ్ ఖండ్ ఏరియాలో కొంత పనిచేశాము. అక్కడి పద్ధతి చూసిన తరువాత కాంటూర్ బండింగ్ దెబ్బతింటుందేమోనన్న భయం కలుగుతున్నది. కాంటూర్ బండింగ్‌కు తగ్గ ఫాలో ఆప్ లేకుండా ఊరికే కాంటూర్స్ నిర్మించి వాటర్ రిటైనింగ్‌కు కావలసిన ఏర్పాట్లు చేయకుండా ప్రభుత్వం చేస్తున్న పనులలో చెట్లు కొట్టేయటం తేలిక అయినది. పనికి రాని bush area ను forest area గా declare చేస్తున్నారు. మంచి forest వున్న చోట కొట్టేస్తుంటే మాట్లాడటం లేదు. కాంటూర్ బండింగ్ వెంటనే అమలు జరగాలనే దానికి అభ్యంతరం లేదు. Land improvement కు రెండు పద్ధతులున్నాయి. ఒకటి land, రెండు water. Land వుండవచ్చు, water సరఫరా వుండవచ్చు. కాని వీటి మేనేజిమెంటు చేతకాని వారిచేతుల్లోపడితే వున్న అవకాశం వృధా అయ్యే పరిస్థితి వస్తుంది. మీరు పర్మిషన్ ఇచ్చిన అదృష్టంవల్ల మేము పంజాబ్ ఏరియాకు వెళ్ళాము. వారికి అదృష్టం కలసివచ్చింది, హిమాలయా రేంజ్‌లో మెత్తటి నేల అయినందువల్ల వారికి కల్టివేషన్ చాలా తేలిక అయినది. మిషనరి డెవలప్ చేశారు. హైబ్రీడ్ విత్తనాలు నిరంతరం చాకరి చేయటం. గవర్నమెంటు ఇచ్చే ఇంపుట్స్ బాగా చదవటంవల్ల B. S స్టూడెంట్సు ఎగ్రికల్చర్‌లోకి దిగడంవల్ల అక్కడ land బాగా అభివృద్ధి అయింది.

Mr. Speaker :—Gopalakrishnayya Garu. we won't be able to do justice now. So after it comes from the Regional Committee, I will give you whatever time you want. That will be the proper time.

Sri Vavilala Gopalakrishnayya :—It will be sent to the Select Committee and after the Select Committee it will go to the Regional Committee. That is the procedure.

Mr. Speaker :—Are you agreeable for that, Raju garu ?

Sri V. B. Raju :—Not now, after it goes to the Regional Committee.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నా amendment Select Committee కి పంపించాలని.

Sri V. B. Raju :– Sir, it may not be possible and it may not be necessary also. We want to see that it is pushed through in this Session itself.

మిస్టర్ స్పీకర్ :—ఈ సెషన్‌లో పూర్తి కావాలనే ఉద్దేశంలో తెచ్చారు. You may consider about it after it is received from the Regional Committee.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : –Land improvement కాని ఒక్క కాంటూర్ బండింగ్ వస్తుందనుకొంటే చాలా అన్యాయం చేసినట్లు అవుతుంది. Main aim మీద ఎవరికీ అభ్యంతరం లేదు. కాని దానికి ఏర్పాటయ్యే మిషినరి చూస్తే అంత effective గా వస్తుందా అని భయంవేస్తున్నది. Select Committee కి పెడితే అన్నీ క్షుణ్ణంగా చర్చించవచ్చు. రీజినల్ కమిటీకి వెళ్ళినా కొన్ని సలహాలు ఇవ్వాల్సి వుంది. Notification అన్నారు అసలువున్న ఇబ్బంది ఏమిటంటె ఏ area అయితే మంచిగా వుంటుందో దానిని పెద్దలు దుర్వినియోగం చేస్తున్నారు. దానిపై నేరం వున్నదా ? Forest area అన్న దానిని పాడుచేస్తున్నారు. పాడి మట్టి వుందని అంటే ఎత్తుకుపోతున్నారు మనం వీటినన్నిటికి ఆపటానికి ప్రయత్నించాలి.

శ్రీ ఎ. మాధవరావు :—ఈ మధ్య ఏ బిల్లు తెచ్చినా దానిని ఒప్పుకొన్నా ఒప్పుకోక పోయినా స్కీములో చేర్పటం, డబ్బు కంపల్సరిగా వసూలు చేయటం జరుగుతూవుంది. ఇష్టం వున్న వారినుండి వసూలు చేయాలి కాని ఇష్టం లేనివారి మీద రుద్దేపంధా పోవాలి. ఇటువంటి పద్ధతిలేకుండా బిల్లు తేవాలని కోరుతున్నాను.

Sri C. V. K. Rao :—Mr. Speaker, Sir. This Bill intends to consolidate two Acts that are existing in the Andhra and Telangana areas. Well, that is good to that extent The Act concerns with the Land Improvement Schemes, Contour bunding, contour trenching which came into force in 1949. What is the work that the Government has done ? Similarly for the Act that is in force in Telangana area, what is the work that the Government has done ? Over and above that the Government has not come before this House with the delegated legislation. As a matter of fact, every piece of this Bill has got to be amplified through rules and prescribed memoranda. Where are they ? They are just coming naming the Bill as Land Improvement and the formation of Committees, and functioning. And about instructions that are to be issued, about the Department of Agriculture that has got to ratify- all these are laudable Sir. Wha:

is it that you have done ? Now, it is being said that 8 crores of acres of land are to be improved, whereas it is 2 crores only

Sri V. B. Raju :- Dry area is 2 crores only.

Sri C. V. K. Rao :—All those things the House has got to be enlightened about those things. What is the purpose of legislation ?

Mr. Speaker :—If the House has got no objection we shall sit for another ten minutes.

Sri K. Govinda Rao :—Sir, there are several other Members who would like to speak.

Mr. Speaker :—If number of Members want to speak, I shall have it tomorrow.

The House then adjourned till Half-Past-Eight of the Clock on Tuesday, the 3rd December, 1968.